



నల్లగొండ టూటౌన్ : పట్టణ సమీపంలోని గంధంవారిగూడెంలో డ్రెయినేజీ సరిగా లేకపోవడంతో మురుగు నీరు పోవడానికి ఇబ్బంది ఏర్పడుతుంది. కొత్త డ్రెయినేజీ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి. ఫొటో పంపినవారు : వెంకటలక్ష్మి, నల్లగొండ

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9492504616

కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి

నల్లగొండ టూటౌన్ :

ట్రిపుల్ తలాక్ బిల్లును రాజ్యసభలో అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలంతా గుణపాఠం చెప్పాలని బీజేపీ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సయ్యద్ పాషా సూచించారు. రాజ్యసభలో ట్రిపుల్ తలాక్ బిల్లును అడ్డుకోవడాన్ని నిరసిస్తూ గురువారం స్థానిక సుభాష్ విగ్రహం వద్ద బీజేపీ మైనార్టీ మోర్చా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్‌లో ఆమోదం పొందిన తర్వాత బిల్లును కాంగ్రెస్ పార్టీ అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గోలి మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు నూకల వెంకట్‌నారాయణరెడ్డి, పోతెపాక సాంబయ్య, కంకణాల నాగిరెడ్డి, నిమ్మల రాజశేఖర్‌రెడ్డి, బషీరుద్దీన్, మాజీద్, షరీఫ్, మల్లికార్జున్, గడ్డం మహేష్, సలీం, సయ్యద్, అక్బర్, అజ్మీర్, రఫిక్ కనకయ్య పాల్గొన్నారు.



కాంగ్రెస్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

సమ్మెను విజయవంతం చేయాలి

నల్లగొండ టౌన్ : స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి వారికి రూ.18 వేల వేతనం ఇవ్వాలని కోరుతూ ఈ నెల 17న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి కోరారు. గురువారం స్థానిక దొడ్డి కొమురయ్య భవన్‌లో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వేతనాలు, పారితోషికాల పేరుతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ, ఎండీ. సలీం, మల్లేష్, నారబోయిన శ్రీనివాస్, దండెంపల్లి సత్తయ్య, సయ్యద్, రామూర్తి, సైదులు, వెంకటయ్య, నర్సింహ, సోమయ్య, ఇస్తారి, యాదయ్య ఉన్నారు.

ఐకమత్యంతోనే రాజ్యాధికారం

నల్లగొండ టూటౌన్ : ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలంతా ఐకమత్యంతో ఉండి సాధించుకోవచ్చని అభివృద్ధి భారత్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వేముల కృష్ణ తెలిపారు. గురువారం స్థానికంగా జరిగిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఓటు విలువపై అన్నివర్గాల ప్రజలకు చైతన్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి భీపంగి హరిబాబు, బొజ్జ మధు, శ్రవణ్, గద్దెల ప్రసన్న తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

నల్లగొండ టూటౌన్ : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని గురుకులాల్లో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని తిప్పర్తి ఎస్సీ గురుకుల పాఠశాల పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు గోలి ప్రభాకర్ కోరారు. విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలని కోరుతూ గురువారం గురుకుల పాఠశాల వద్ద నిరహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బెంచీలు, ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు చేయాలని, డైనింగ్ హాల్‌లో విద్యార్థులు భోజనం చేయడానికి టేబుల్స్, కుర్చీలు ఏర్పాటు చేయాలన్నారు. స్నానపు గదులు, మరుగుదొడ్లు నిర్మించాలని కోరారు. కాగా దీక్ష చేయకుండా ప్రభాకర్‌ను పోలీసులు అడ్డుకొని అరెస్ట్ చేసిన అనంతరం సొంత పూచీకత్తుపై వదిలిపెట్టారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కుద్దాల నాగయ్య, దార యాదయ్య, కె. శ్రీనివాస్, సరిత, యాదయ్య, లింగయ్య పాల్గొన్నారు.



దీక్షలో కూర్చున్న గోలి ప్రభాకర్ తదితరులు

న్యూస్ బాక్స్

'శ్మశానాన్ని ఆక్రమించిన వారిపై అట్రాసిటీ కేసు పెట్టాలి'



నల్లగొండ టౌన్ : పట్టణం లోని అంబేద్కర్‌నగర్‌లో గల ఎస్సీల శ్మశానవాటిక స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న బీజేపీ నాయకులపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని మాదిగ యూత్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ పెరిక కరంజయ్‌రాజ్ కోరారు. గురువారం స్థానిక అంబేద్కర్ భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. సర్వే నంబర్ 730, 731లోని శ్మశానవాటిక స్థలాన్ని నకిలీ పహాణీతో రిజిస్ట్రేషన్ చేయించుకుని గుడి కడతామంటూ బెదిరిస్తున్నారన్నారు. శ్మశానవాటిక స్థలాన్ని ఇప్పించకపోతే సోమవారం నుంచి ఆమరణ దీక్ష చేపడతామన్నారు. సమావేశంలో పెరిక రమేష్, పెరిక మల్లికార్జున, శ్రీను, రాజు, పరమేష్, మేడి రాజు, కొండల్, అంజయ్య, నరేందర్, గణేష్, రాములు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో

నల్లగొండటౌన్ : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగను అరెస్ట్ చేయడం అన్యాయమని ఆ సంఘం జిల్లా నాయకుడు బకరం శ్రీనివాస్‌మాదిగ అన్నా రు. ఈ మేరకు గురువారం స్థానిక గడియారం సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరెస్టులతో ఉద్యమాలను అణిచివేస్తామనుకోవడం అవివేకమన్నారు. సీఎం కేసీఆర్ నియంతలా పాలన చేస్తున్నాడని ఆరోపించారు. మంద కృష్ణను వెంటనే విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కె.పర్వతాలు, గురువయ్య, గండిచెర్వు వెంకన్న, శివ, అవుల రామన్న, మాతంగి అమర్, ఏర్పుల శ్రవణ్, కిరణ్, జనార్దన్‌గౌడ్, నర్సింహ, చిన్న, వెంకటేశ్వర్లు, మురళి, సత్యనారాయణ, శ్రీను, సంజయ్, కోటేశ్, రవీందర్, సురేందర్, రాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



రాస్తారోకో చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

యువత లక్ష్యసాధన దిశగా పయనించాలి

నల్లగొండ టూటౌన్ : యువత లక్ష్యసాధన దిశగా పయనించాలని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సూచించారు. అభినవ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం స్థానికంగా నిర్వహించిన వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా యువజన సమన్వయ అధికారి మనోరంజన్, నాయకులు జిల్లా శంకర్, కంబాలపల్లి కృష్ణ, సింగారపు మధు, బ్రహ్మాచారి, శివకుమార్, లక్ష్మీనారాయణ, దాసరి సైదులు, యాదగిరి, రాజేందర్ పాల్గొన్నారు.

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో



మన నల్లగొండ
సాక్షి నల్లగొండ
శుక్రవారం | జనవరి | 5 | 2018

వెండితెర



తిరుమల : హలో
శ్రీవెంకటేశ్వర: 2 కంట్రీస్
వీవీఎన్ : ఒక్క క్షణం
నటరాజ్ : ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయి)

విద్యార్థులను తీర్చిదిద్దాలి

నల్లగొండ టూటౌన్ :

రాష్ట్రంలో ఇంటర్ విద్య బలోపేతానికి కృషి చేసి పేద విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మందడి నర్సిరెడ్డి అన్నారు. సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన మందడి నర్సిరెడ్డిని, లెక్చరర్ల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన టి. సుధారాణిని గురువారం స్థానిక కోమటిరెడ్డి ప్రతీక్ మెమోరియల్ ప్రభుత్వ బాలుర, వృత్తి విద్యా కళాశాలల ఆధ్వర్యంలో అధ్యాపకులు, సిబ్బంది సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలను బలోపేతం చేసేందుకు అధ్యాపకులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో చదివే ఇంటర్ విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, బస్‌పాస్‌లు, మధ్యాహ్నభోజనం అందించేలా ప్రభుత్వంపై వత్తిడి తెస్తామన్నారు. కార్యక్రమంలో ఇంటర్మీడియట్ జిల్లా అధికారి హనుమంతరావు, ప్రతీక్ ఫౌండేషన్ సీఈఓ ఎంవీ. గోనారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్‌కుమార్, యాదయ్య, కోటేశ్వర్, రాజు, అన్సారీ పాల్గొన్నారు.



నర్సిరెడ్డి, సుధారాణిని సన్మానిస్తున్న అధ్యాపకులు

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

తిప్పర్తి : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఎస్‌ఎంసీ చైర్మన్లు, హెచ్‌ఎంలు కృషి చేయాలని ఎంఈఓ అరుణశ్రీ తెలిపారు. గురువారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో జరిగిన ఒక రోజు శిక్షణలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందనే విషయమై గ్రామాల్లో తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో శిక్షకులు మహేందర్‌రెడ్డి, విజయప్రభాకర్, పలు గ్రామాల హెచ్‌ఎంలు, ఎస్‌ఎంసీ చైర్మన్లు పాల్గొన్నారు.

స్వచ్ఛ నీలగిరిగా మార్చేందుకు సహకరించాలి

నల్లగొండ టూటౌన్ : పట్టణాన్ని స్వచ్ఛ నీలగిరిగా మార్చేందుకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వర్లు సూచించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని పలు కాలనీల్లో మహిళలకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రతి మహిళ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంట్లోని చెత్తను తడి, పొడిగా వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలన్నారు. అదే విధంగా శేషమ్మగూడెంలోని డంపింగ్ యార్డులో సేంద్రీయ ఎరువు తయారీపై సూచనలు చేశారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్లు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సావిత్రీబాయిపూలే జీవితం ఆదర్శనీయం

కనగల్ : సావిత్రీబాయిపూలే జీవితం మనందరికీ ఆదర్శనీయమని ఎంపీడీఓ రాపర్తి భాస్కర్ తెలిపారు. కేజీబీవీలో టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సాయిత్రీబాయిపూలే జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయిత్రీబాయి పూలే ఆశయాలను సాధించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి పవన్‌కుమార్, టీఎస్‌యూటీఎఫ్ నాయకులు పడిళ్ల సైదులు, మల్లేశ్, సాజిద్‌అలీ, వెంకటేశ్వర్లు, జానకి, స్వప్న పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

నల్లగొండ టౌన్ : బీసీ సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం స్థానికంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రహరి రామరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు చట్టసభల్లో తగిన ప్రాధాన్యం కల్పించాలన్నారు. నామినేటెడ్ పదవుల్లో కూడా బీసీలకు సరైన అవకాశాలు ఇవ్వాలని, బ్యాంకులతో సంబంధం లేకుండా కార్పొరేషన్ ద్వారా రుణాలు అందించాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి వైద్యుల సత్యనారాయణ, కంది సూర్యనారాయణ, కాసోజు విశ్వనాథం, సిరిపోలు వెంకటపతి, చిక్కుల రాములు, గుంటి నరేందర్, కంచనపల్లి సత్యనారాయణ, సురిగి మారయ్య, నకిరేకంటి కాశయ్యగౌడ్, శంకర్ ముదిరాజ్, దుడుకు లక్ష్మీనారాయణ, చొల్లేటి రమేష్, నేలపట్ల సత్యనారాయణ, మేడిశెట్టి యాదయ్య, యల్లంరాజు, శంకర్‌జీ, గుండా కోటప్ప, రాజు, సోమయ్య, యాదయ్య, పిచ్చయ్యగౌడ్, సీతారాములు, వెంకటనర్సయ్య, కిష్టాచారి, అర్జున్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత సమాజం కోసం పాటుపడాలి



ప్రతిజ్ఞ చేస్తున్న అయ్యప్ప భక్తులు

నల్లగొండ టూటౌన్ : ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతిఒక్కరూ పాటుపడాలని యువజన సంఘాల సమితి జిల్లా అధ్యక్షుడు రావుల శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గురువారం బీట్ మార్కెట్‌లోని రామకోటి స్థూప దేవాలయంలో యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో అయ్యప్పస్వాముల చేత స్వచ్ఛ భారత్ – స్వచ్ఛ శబరిమల ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇరుముడి కట్టుకొని శబరిమల వెళ్లేటప్పుడు ప్లాస్టిక్ రహిత సమాజం కోసం అయ్యప్ప భక్తులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో గురుస్వామి వనమా మనోహర్, కమలాకర్, దోనాల నాగార్జునరెడ్డి, జి. ధనయ్య, సుధీర్, అశోక్, శేఖర్, కిరణ్, మహేందర్‌రెడ్డి, యాదగిరి, ప్రవీణ్, వెంకన్న పాల్గొన్నారు.

బొడ్డుపల్లి బుచ్చయ్యకు ఘన నివాళి



నివాళులర్పిస్తున్న నాయకులు

నల్లగొండ టూటౌన్ : కాంగ్రెస్ జిల్లా నాయకుడు బొడ్డుపల్లి శ్రీనివాస్ తండ్రి బుచ్చయ్య సంవత్సరీకాన్ని గురువారం స్థానిక అమృత గార్డెన్‌లో నిర్వహించారు. దీనికి సీఎల్పీ ఉపనేత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మీ శ్రీనివాస్, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, చింతకుంట్ల రవీందర్‌రెడ్డి, మందడి శ్రీనివాస్‌రెడ్డి, సట్టు శంకర్, సుంకు ధనలక్ష్మి, బండారు ప్రసాద్, డాక్టర్ పుల్లారావు, జూకూరి రమేష్, షబ్బీర్ అలీ, అంజి హాజరై నివాళులర్పించారు.

మహారాష్ట్ర సీఎం దిష్టిబొమ్మ దహనం



నల్లగొండ టూటౌన్ : కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక పెద్ద గడియారం సెంటర్‌లో మహారాష్ట్ర సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ పోలె డేవిడ్, జిల్లా అధ్యక్షుడు పెరిక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహారాష్ట్రలో దళితులపై బీజేపీ ప్రభుత్వం దాడి చేయించడం దుర్మార్గమైన చర్య అన్నారు. కార్యక్రమంలో నాయకులు చింతపల్లి బాలకృష్ణ, గుండ్లపల్లి బంగారయ్య, పెరిక హరిప్రసాద్, శ్రీను, శివాజీ, లింగయ్య, ప్రభాకర్, సందీప్ పాల్గొన్నారు.

Zone Guide

రేపు త్యాగరాజ ఆరాధనోత్సవం

నల్లగొండ కల్చరల్ : త్యాగరాజ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శనివారం స్థానిక రామాలయ ఆవరణలో త్యాగరాజ ఆరాధనోత్సవం నిర్వహించనున్నట్లు ఉత్సవ సమితి కార్యదర్శి ముడుంబై వినోద్‌కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం ఏడు గంటలకు సావర్కర్‌నగర్ నుంచి రామాలయం వరకు నగర సంకీర్తన, 8.15 గంటలకు త్యాగరాజ పంచరత్న కీర్తనల గానాలాపన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

7 నుంచి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

కనగల్ : మండలంలోని పొనుగోడులో ఈ నెల 7 నుంచి 13 వరకు జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు బి. వెంకన్న గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. పోటీలో విజేతలకు ప్రథమ బహుమతి రూ.10,116, ద్వితీయ బహుమతి రూ. 5,116, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ రూ. 1,116లు అందజేయనున్నట్లు తెలిపారు. బొమ్మరబోయిన పెద్దయాలాద్రి జ్ఞాపకార్థం నిర్వహించే టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని కోరారు.

రేపు జీరాక్స్, నెట్ సెంటర్ల బంద్

నల్లగొండ టౌన్ : ముడిసరుకుల ధరలు, షాపుల అద్దెలు పెరిగినందున శనివారం పట్టణంలోని జీరాక్స్, నెట్ సెంటర్లు, టైప్ ఇన్స్‌స్టిట్యూట్‌ల బంద్ నిర్వహిస్తున్నట్లు పట్టణ జీరాక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వనమా శ్యాంప్రసాద్ తెలిపారు. గురువారం స్థానికంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బంద్‌లో పట్టణంలోని అన్ని సెంటర్ల నిర్వాహకులు పాల్గొనాలని కోరారు. సమావేశంలో కార్యదర్శి మాలె మల్లారెడ్డి, కోశాధికారి పి.అశోక్‌కుమార్, గోనె కమలాకర్‌రావు, చంద్రశేఖర్, అమ్జద్, బచ్చు మురళి, శరత్‌కుమార్, వేణు పాల్గొన్నారు.

ఎన్జీ కళాశాలలో 'స్వచ్ఛ సర్వేక్షణ్'

నల్లగొండ టూటౌన్ : పట్టణంలోని ఎన్జీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంజీయూ రిజిస్ట్రార్ ఉమేష్‌కుమార్ మాట్లాడుతూ కళాశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రావుల నాగేందర్‌రెడ్డి, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అసిస్టెంట్ డైరెక్టర్ ధర్మానాయక్, వి. నందకుమార్, భిక్షమయ్య, శ్రీనివాస్‌రెడ్డి, సత్యవాణి, శ్రీనివాస్‌రెడ్డి, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



బి.నర్సింహారెడ్డి
అంతర్గత రోడ్లు
పీఆర్ ఏఈ



కనగల్ :

ప్రశ్న : ఈ ఆర్థిక సంవత్సరంలో మండలంలో ఎన్ని రోడ్లు మంజూరయ్యాయి ?

జవాబు : సీసీ రోడ్ల నిర్మాణానికి మొత్తం సుమారు రూ. కోటి నిధులు మంజూరు అయ్యాయి. ఇందులో మూడు రోడ్లు పూర్తి కాగా మిగతావి ప్రగతిలో ఉన్నాయి.

ప్రశ్న : మండలంలో ఎక్కడెక్కడ బీటీ రోడ్లు మంజూరయ్యాయి ?

జవాబు : తొరగల్ నుంచి ముషంపల్లి, జి.చెన్నారం నుంచి దోరేపల్లి పీడబ్ల్యూడీ రోడ్డు వరకు, దోరేపల్లి నుంచి దేపవారిగూడెం, తేలకంటిగూడెం నుంచి తిమ్మన్నగూడెం వరకు రోడ్లు మంజూరు అయ్యాయి. వీటికి టెండర్లు కూడా పూర్తయ్యాయి. పనులను త్వరలోనే ప్రారంభిస్తాం.

ప్రశ్న : ఫార్మేషన్ రోడ్లకు ఎన్ని నిధులు ఖర్చు చేస్తున్నారు ?

జవాబు : సుమారు రూ. 50 లక్షలతో ఫార్మేషన్ రోడ్లను నిర్మిస్తున్నాం. శాబ్దులాపురం నుంచి ఏఎమ్మార్పీ ప్రధాన కాల్వ వరకు రోడ్డు పూర్తి కాగా, చిన్నమాదారం నుంచి కందిమల్లవారిగూడెం వరకు రోడ్డు ప్రగతిలో ఉంది.

ప్రశ్న : మండలంలో లింక్ రోడ్ల పరిస్థితి ఎలా ఉంది ?

జవాబు : కొన్ని గ్రామాల్లో ఇంకా లింక్ రోడ్లు నిర్మించాల్సి ఉంది. వాటికి అవసరమైన ప్రతిపాదనలు పంపాం.



పనులకు త్వరలోనే శంకుస్థాపన

జెడ్పీ చైర్మన్ బాలునాయక్

చింతపల్లి : మండలంలో పలు అభివృద్ధి పనులకు త్వరలో శంకుస్థాపనలు చేయనున్నట్లు జెడ్పీ చైర్మన్ బాలునాయక్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని ఐబీ కార్యాలయంలో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ మండలంలోని సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, మంచినీటి ట్యాంకులు, పాఠశాల అదనపు తరగతి గదులు తదితర అభివృద్ధి కార్యక్రమాలకు ఒకే రోజు మండలంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. దేవరకొండ నియోజకవర్గంలోని ప్రతి మారుమూల పల్లెల్లో రోడ్లు, విద్య, ఉపాధి తదితర సదుపాయాల కొరకు తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు ముచ్చర్ల యాదగిరి, మాస భాస్కర్, అంగిరేకుల గోవర్ధన్, మునికుంట్ల శేఖర్‌గౌడ్, జహంగీర్, శ్రీనివాస్, నర్సిరెడ్డి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్

కార్యకర్తలకు అందుబాటులో ఉంటా..

నియోజకవర్గంలోని టీఆర్ఎస్ కార్యకర్తల సమస్యల పరిష్కారానికి అన్ని వేళలా కృషి చేస్తానని బాలునాయక్ అన్నారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ జటావత్ హరినాయక్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మునికుంట్ల శేఖర్‌గౌడ్, ఉప్పు శ్రీశైలం, ఆరెకంటి చంద్రయ్య, కొండల్, మారయ్య, మల్లేశ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి : దేవరకొండ పట్టణంలోని పలు కాలనీల్లో ఉన్న అంతర్గత డ్రెయినేజీల నిర్వాహణ అస్తవ్యస్తంగా మారింది. పలు చోట్ల డ్రెయినేజీ మ్యాన్‌హోల్ మూతలు లేకపోవడంతో రాళ్లు ఉంచుతున్నారు. దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 99511 04508

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి గాయాలు

కొండమల్లేపల్లి : రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి గాయాలైన ఘటన గురువారం రాత్రి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు.. నాంపల్లి మండలం ముష్టిపల్లికి చెందిన జినుకల ఇద్దయ్య తన టీవీఎస్‌పై గుమ్మడవెల్లి వైపు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న ఆటో టీవీఎస్‌ను ఢీకొట్టింది. దీంతో ఇద్దయ్య తలకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108లో దేవరకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ మేరకు దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

న్యూస్ బాక్స్

మంద కృష్ణపై కేసులు ఎత్తివేయాలి



కొండమల్లేపల్లి : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కళ్లకు గంతలు కట్టుకొని మోకాళ్లపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు వస్కుల వెంకటేశ్, మండల అధికార ప్రతినిధి ఆదిరాల రమేశ్‌లు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లును వెంటనే పార్లమెంటులో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అందుగుల వెంకటేశ్, శ్రీను, ఎదుళ్ల ఎలయ్య, వస్కుల రవి, శ్రీను, నగేశ్, అమరేందర్, సురేశ్, కోటేశ్, శివ, ముత్యాలు తదితరులున్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో



పెద్దఅడిశర్లపల్లి : మంద కృష్ణ మాదిగ అరెస్టును నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గురువారం అంగడిపేట ఎక్స్ రోడ్డు వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షులు ఎర్ర యాదగిరి మాట్లాడుతూ మందకృష్ణమాదిగ అరెస్టు అప్రజాస్వామికమని, వెంటనే కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఎలేటి నర్సింహ, అచ్యుత్‌కుమార్, దున్న ఎల్లయ్య, ఆర్. వెంకటయ్య, సాయి, ఎర్ర సైదులు, నెలన్సన్, మద్దిమడుగు కాశయ్య, ఇద్దయ్య, ఎం. వెంకటయ్య, ఎం. రాములు, ముత్యాలు, వసంత్, గిరి, ప్రణయ్, సతీష్ పాల్గొన్నారు.

మంద కృష్ణ అరెస్ట్ అప్రజాస్వామికం

చందంపేట : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అరెస్ట్ అప్రజాస్వామికమని నేరెడుగొమ్ము సీపీఎం నాయకులు నాగటి నాగరాజు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనే ఎస్సీ వర్గీకరణకు అఖిలపక్షం నాయకులను ఢిల్లీకి తీసుకెళ్లాలని అన్నారు. ప్రజాస్వామికంగా నిరసన తెలియజేసే హక్కులను ప్రభుత్వం కాలరాస్తుందని పేర్కొన్నారు. ప్రకటన విడుదల చేసిన వారిలో పలువురు సీపీఎం నాయకులు ఉన్నారు.

సభను జయప్రదం చేయాలి

దేవరకొండ : ఈనెల 27, 28 తేదీల్లో దేవరకొండ పట్టణంలో నిర్వహించే నల్లగొండ జిల్లా 42వ మహాసభను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఖమ్మంపాటి శంకర్, మల్లం మహేశ్‌లు కోరారు. ఈ మేరకు గురువారం ఇందుకు సంబంధించి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యను నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. కేజీ టూ పీజీ ఉచిత విద్యకు సంబంధించి నియమనిబంధనలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ సభ్యులు పేర్ల బాలు, ఆకారపు చరణ్, రమావత్ లక్ష్మణ్, ఆంజనేయులు, వెంకటేశ్, నగేశ్, సందీప్, తిరుపతి, చంద్రకళ తదితరులున్నారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ

దేవరకొండ : ఎమ్మార్పీఎస్ టీఎస్ ఆధ్వర్యంలో హలో మాదిగ–చలో నాగార్జునసాగర్ వాల్ పోస్టర్‌ను గురువారం ఆ సంఘం జిల్లా అధికార ప్రతినిధి కంబాలపల్లి వెంకటయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 6, 7 తేదీల్లో నాగార్జున సాగర్‌లో జరగనున్న శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లా వెంకటయ్య, జిల్లా కార్యదర్శి వెంకటయ్య, ప్రచార కార్యదర్శి ఏసయ్య, ముత్తయ్య, విక్రమ్, రవి, అంజయ్య, ఎల్లయ్య, విజయ్‌కుమార్, ఆంజనేయులు, రాములు, వెంకటయ్య పాల్గొన్నారు.

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో



వెండితెర



హలో : వెంకటేశ్వర (దేవరకొండ)
ఎంసీఏ : మనోజ్ : (దేవరకొండ)
జైలవకుశ : ఆనంద్ రాయల్

న్యాయం చేయాలంటూ ..

కొండమల్లేపల్లి : తన మొదటి భార్యకు ఆరోగ్యం బాగా లేదని, తనను ప్రేమతో చూసుకుంటానని మాయ మాటలు చెప్పి నిఖా చేసుకుని ఏడాది తర్వాత ఆదరించడం లేదని ఓ మహిళ భర్త ఇంటి ముందు నిరసన వ్యక్తం చేసిన ఘటన గురువారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరుకు చెందిన షమీనా సుమారు పదేళ్ల క్రితం అదే ప్రాంతానికి చెందిన ఖరీముల్లాతో పరిచయం ఏర్పడిందని తెలిపింది. ఆ పరిచయంతోనే అతడితో పదేళ్లు సహజీవనం చేయగా ఇద్దరు కుమారులు పుట్టారని పేర్కొంది. బతుకు తెరువు కోసం ఏడేళ్ల క్రితం కొండమల్లేపల్లికి వచ్చి జీవనం సాగిస్తున్నారు. ఇటీవల కాలంలో సహజీవనం చేస్తున్న ఖరీముల్లా అనారోగ్యంతో బాధపడుతుండగా మండల కేంద్రానికి చెందిన ఆర్‌ఎంపీ వైద్యుడు షకూర్‌తో వైద్యం చేయించానని ఆమె పేర్కొంది. ఈ క్రమంలో అతడితో చనువు ఏర్పడిందని, తాను షకూర్‌తో చనువుగా ఉండడాన్ని గమనించిన ఖరీముల్లా తనను, పిల్లలను వదిలివెళ్లిపోయాడని తెలిపింది. ఆ తర్వాత షకూర్ పెళ్లి చేసుకుని తనను పిల్లలను బాగా చూసుకుంటానని నమ్మబలకడంతో గతేడాది ఏప్రిల్‌లో షకూర్ తన మొదటి భార్య ఇంట్లో లేని సమయంలో పెద్దల సమక్షంలో నిఖా చేసుకున్నట్లు షమీనా పేర్కొంది. ఇటీవల షకూర్ మొదటి భార్యకు కుమారుడు పుట్టడంతో ఇప్పుడు తనను షకూర్ ఆదరించడం లేదని, తనకు న్యాయం చేయాలని కోరుతూ పోలీసులకు సైతం ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపింది. ఈ విషయమై ఎస్‌ఐ శంకర్‌రెడ్డిని వివరణ కోరగా షమీనా ఫిర్యాదు మేరకు నెల క్రితమే షకూర్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

డిండి : మండల కేంద్రంలో గురువారం ఎమ్మార్పీఎస్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండలాధ్యక్షుడు జంతుక రేణయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మాదిగలను అణిచివేసుందుకు సీఎం కేసీఆర్ కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నాడని, ప్రజావ్యతిరేక విధానాలు చేపడుతున్న టీఆర్‌ఎస్ ప్రభుత్వానికి భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెపుతారన్నారు. సమావేశంలో నరహరి, శ్రీను, నాగరాజు, నిరంజన్, మల్లేష్, రాఘవ, బచ్చయ్య, రామచంద్ర, అంజనేయలు, బొడ్డు శ్రీకాంత్, అఖిల్, శంకర్ పాల్గొన్నారు.

పోరాటాలతోనే పరిష్కారం

చందంపేట : పోరాటాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని సీపీఐ జిల్లా కార్యదర్శి పల్లా నర్సింహారెడ్డి అన్నారు. చందంపేట మండలంలోని ముడుదండ్లలో నిర్వహించిన సీపీఐ చందంపేట మండల 13వ మండల మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. నక్కలగండి నుండి డిండి ఎత్తిపోతల పథకాన్ని చేపట్టాలని అన్నారు. సీపీఐ సుదీర్ఘ రాజకీయ పోరాటాల చరిత్ర కలిగి ఉందని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ రాష్ట్ర సమస్యల పరిష్కారంలో విఫలమయ్యారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం పెద్ద నోట్ల రద్దుతో సామాన్యుడిపై భారం మోపిందని అన్నారు. ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కుర్చీ వేసుకొని కుర్చుంటానని అన్న మాటలు నేడు ఏమయ్యాయని ప్రశ్నించారు. దళితులకు వెంటనే మూడు ఎకరాల భూమి అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మొగిళ్ల వెంగళయ్య, పందిరి జనార్దన్‌రెడ్డిల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కలకొండ కాంతయ్య, బొడ్డుపల్లి వెంకటరమణ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి ఉప్పునూతల వెంకటయ్య, గుమ్మకొండ శేఖర్‌రెడ్డి, నూనె రామస్వామి, నరేందర్‌రెడ్డి, నిరంజన్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నర్సింహారెడ్డి

సావిత్రీబాయి పూలే జయంతి



దేవరకొండ : మాట్లాడుతున్న సైదులు



చింతపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న స్వరాజ్య లక్ష్మి

దేవరకొండ : సావిత్రీబాయి పూలే జయంతిని టీఎస్-యూటీఎఫ్ ఆధ్వర్యంలో గురువారం కేజీబీవీ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. టీఎస్-యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల సైదులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళా లోకానికి సావిత్రీబాయి పూలే చేసిన సేవలను కొనియాడారు. అనంతరం పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో శ్రీను, వెంకట్, భార్గవి, గోవర్ధన్‌రావు, పొట్ట రాములు, శ్రీదేవి, శ్రీనివాస్, శేఖర్, అరుణ, సునిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

చందంపేట : సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. టీఎస్-యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల సైదులు, జిల్లా కార్యదర్శి ఎం. సత్యనారాయణలు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల్లో విద్యా వ్యాప్తికి సావిత్రిబాయి పూలే చేసిన కృషిని కొనియాడారు.



చందంపేట : ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

మంగమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పల్లా మధుసూదన్‌రెడ్డి, మధు, మోహన్‌బాబు, నీలాంబరి, లలిత, రవీందర్, సంధ్య, సునిత, సురేష్, నరేశ్, సైదులు పాల్గొన్నారు.

చింతపల్లి : మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో గురువారం సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ నాయకురాలు స్వరాజ్య లక్ష్మి, జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో వెంకటయ్య, నర్సింహ,పరమేశ్వరి, నారాయణ, యాదగిరి, విజయ, హేమలత, పద్మ, సరళ పాల్గొన్నారు.

డిండి : టీఎస్‌యూటీఎఫ్ మండల ఉపాధ్యక్షురాలు ధనమ్మ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల సైదులు, కార్యదర్శి సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో పరంగి, లక్ష్మయ్య, తిర్పతయ్య, యాదయ్య, సవన్, దుర్గాభవాని, పెంటావతి, ప్రభావతి పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : విద్యార్థినులకు వ్యాసరచన, వక్తృత్వం, పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం ఎంపీపీ మేడారం రాజమ్మ నారాయణ మాట్లాడారు. టీఎస్-యూటీఎఫ్ ఉపాధ్యక్షురాలు వెంకటమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంఈఓ వేమారెడ్డి, టీఎస్-యూటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు వై. శ్రీనివాస్, వెంకటయ్య, సుజాత, సునంద, జైపాల్, పి.వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, దేవులయ్య, వి.నరేశ్, ఉపాధ్యాయునులు బి.అనిత, కె.మాధవి, రమాదేవి, ఫర్వీనాబేగం పాల్గొన్నారు.



డిండి : సమావేశంలో మాట్లాడుతున్న సైదులు



పీఏపల్లి : ఉపాధ్యాయులను సన్మానించిన సహచరులు

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

దేవరకొండ : కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి బూత్ స్థాయిలో నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఎల్‌డీఎంఆర్‌సీ రాష్ట్ర అధ్యక్షుడు సిరిగళ్ల ప్రసాద్ అన్నారు. గురువారం విష్ణు కాంప్లెక్స్‌లో నిర్వహించిన కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ కోసం పని చేసిన వారిని పార్టీ తప్పకుండా గుర్తిస్తుందని తెలిపారు. జనవరి 15 నాటికి 264 బూత్ కమిటీల ఏర్పాటు పూర్తి చేయాలని సూచించారు. 2019లో అధికారమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని కోరారు. అనంతరం డీసీసీ ప్రెసిడెంట్ బూడిద భిక్షమయ్యగౌడ్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్‌ను పటిష్టపర్చేందుకు ప్రతి ఒక్క కార్యకర్త పని చేయాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ జగన్‌లాల్ నాయక్, ఎల్‌డి ఎంఆర్‌సి సమన్వయకర్త కుంభం కృష్ణారెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, కల్పన, ప్రమోద్‌కుమార్, పసూన్రి యుగేందర్‌రెడ్డి, వడ్త్య రమేశ్, గుంజ రేణుకనారాయణ, కిషన్ నాయక్, యూనూస్, సత్యనారాయణరెడ్డి, వేమన్‌రెడ్డి, చంద్రారెడ్డి, రవికుమార్, వివిధ మండలాల అధ్యక్షుడు, బూత్ కోఆర్డినేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాత పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలి

చందంపేట : వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలను పాత పద్ధతిలోనే నిర్వహించాలని చందంపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కేతావత్ నాగేశ్వర్‌నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. నూతన పం చాయతీరాజ్ చట్టం తీసుకురావాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాజకీయ అలజడులు తప్ప అభివృద్ధి ఉండదని అన్నారు. గ్రామ స్వరాజ్యం కోసం నాడు కాంగ్రెస్‌పార్టీ పటిష్టమైన పంచాయతీరాజ్ చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. నూతన పంచాయతీరాజ్ చట్టాన్ని కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తున్నాయని అన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల పనితీరు పరిశీలన



సీసీ కెమెరాల పనితీరును పరిశీలిస్తున్న సీఐ, ఎస్‌ఐలు

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి ప్రధాన కూళ్లలో గురువారం నూతనంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు సంబంధించి కెమెరాల పనితీరును కొండమల్లేపల్లి సీఐ శివరాంరెడ్డి, ఎస్‌ఐలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేయనున్న సీసీ కెమెరాలు ఎంత దూరం మేర వీడియో చిత్రీకరణ చేస్తాయన్న అంశాన్ని పరిశీలించినట్లు తెలిపారు. మండల కేంద్రంలో ఇప్పటికే ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలతో పాటు అదనంగా మరికొన్ని సీసీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట ఎస్‌ఐలు శంకర్‌రెడ్డి, శ్రీనివాస్, సిబ్బంది తదితరులున్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

చింతపల్లి : తెలంగాణ పీఆర్టీయూ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో 2018 సంవత్సర క్యాలెండర్‌ను ఎంఈఓ గురువారావు, ఎస్‌ఐ నాగభూషణ్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పీఆర్టీయూ ముందుండి పోరాడుతుందని అన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాస్, సుధాకరాచారి, రాష్ట్ర బాధ్యులు లక్ష్మణ్, కిరణ్, రాజేశ్, మల్లికార్జున్, సుధీర్‌రెడ్డి, యాదగిరి, దుర్గా ప్రసాద్, గౌతం పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న అధికారులు





మిర్యాలగూడ : దామరచర్ల మండలంలోని కొండ్రపోల్‌లో బోరు వేసి నాలుగు నెలలు గడిస్తుంది. కానీ ఎలాంటి సామగ్రి బిగించలేదు. దాంలో గ్రామంలోని కాలనీ ప్రజలు నీటి కోసం నానా ఇబ్బందులు పడుతున్నారు.

- గుగులోతు ప్రసాద్‌నాయక్, కొండ్రపోల్

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705348038

తుది దశకు చేరిన నవీకరణ

- త్వరలోనే ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు
- తీరనున్న రైతుల సమస్యలు

వేములపల్లి :

తెలంగాణ సర్కార్ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూరికార్డుల ప్రక్షాళన మండలంలో తుది దశకు చేరుకుంది. సెప్టెంబర్ 15న ప్రారంభమైన భూరికార్డుల ప్రక్షాళన మండలంలో మొత్తం 13 రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ సిబ్బంది భూ రికార్డుల ప్రక్షాళన చేపట్టారు. రెవెన్యూ సిబ్బంది ఆయా గ్రామాల్లో పది రోజుల చొప్పున సదస్సుల ద్వారా రైతులకు ఫాం 1 బీలను అందచేసి వారి నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. రికార్డుల నవీకరణను డిసెంబర్ 2 నాటికి పూర్తి చేశారు. మండలం భౌగోళిక విస్తీర్ణం 27,499.27 ఎకరాలకు గాను వ్యవసాయేతర భూమి 3196.27 ఎకరాలుగా అధికారులు గుర్తించారు. 11,678 మంది ఖాతాదారులకు సంబంధించి 4242 సర్వే నెంబర్లకు గాను 26,749.04ఎకరాల విస్తీర్ణంలోని భూములకు సంబంధించి రికార్డుల ప్రక్షాళనను చేపట్టారు.



పహణీలను సిద్ధం చేస్తున్న రెవెన్యూ సిబ్బంది

అసైన్డ్ భూములకు సంబంధించి..

మండలంలోని పలు గ్రామాల్లో అసైన్డ్ భూముల క్రయవిక్రయాలకు సంబంధించిన 417 దరఖాస్తులకు సంబంధించిన 186.02ఎకరాల భూములకు సంబంధించి పార్ట్–బీలో నమోదుచేయగా 829 సర్వే నెంబర్‌లో ఎక్కువగా తప్పులు ఉండగా వాటిని సరిచేసినట్లు రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు. ప్రక్షాళనలో భాగంగా మండలంలో ఎలాంటి అటవీ భూమి లేదని గుర్తించిన అధికారులు 185ఎకరాలు దేవాదాయ, వక్ఫ్ భూములను గుర్తించి వాటిని ఎలాంటి ఆక్రమణలకు గురికాకుండా చర్యలు సిద్ధం చేశారు. గతంలో వక్ఫ్, స్కూల్, హాస్టళ్ల, కాలేజీ, దేవాదాయ శిఖం భూములు రైతుల పేరుతో కొనసాగుతుండగా రికార్డుల ప్రక్షాళనలో వాటిని ఆయా సంసల పేరున నమోదు చేశారు. గ్రామాల్లో రికార్డుల నవీకరణను పూర్తిచేసి ఆన్‌లైన్‌లో 1బీ వివరాలను నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఆయా గ్రామాల రెవెన్యూ అధికారులు నూతన మ్యాన్‌వల్ పహణీల నమోదు చేపడుతుండగా ఈనెల 10లోపు మండలాన్ని భూసమస్యలు లేని మండలంగా తీర్చిదిద్దేందుకు అధికారులు చర్యలను చేపడుతున్నారు.

ఈనెల 10లోపు వందశాతం..



ప్రభుత్వ ఆదేశాను సారం చేపట్టిన సిబ్బంది సహకారంతో రికార్డుల ప్రక్షాళన ఈనెల 10లోపు వందశాతం పూర్తికానుంది. అప్పటికే ఆన్‌లైన్‌లో 1 బీ నమోదుతో పాటు నూతన మ్యాన్‌వల్ పహణీల నమోదును పూర్తిచేస్తున్నాం. ప్రభుత్వం కొత్తగా అందచేసే పట్టాదారు పాస్‌పుస్తకాలను, సబ్సిడీని రైతులకందించేందుకు సిద్ధంగా ఉన్నందున అవసరమైన చర్యలను పూర్తి చేస్తాం. ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందిన వెంటనే కొత్త పాస్ పుస్తకాలను సైతం అందించేందుకు పూర్తిస్థాయిలో రికార్డుల ప్రక్షాళన సిద్ధం చేశాం.

- తహసీల్దార్ దేశ్యానాయక్

న్యూస్ బాక్స్

ఎస్సీ వర్గీకరణకు 8 నుంచి నిరసనలు



సమావేశంలో మాట్లాడుతున్న వెంకట్

మిర్యాలగూడ : ఎస్సీ వర్గీకరణకు ఈ నెల 8వ తేదీ నుంచి నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని మాదిగ యూత్ జేఏసీ నియోజకవర్గ ఇన్‌చార్జి పెదమాం వీరస్వామి, బహుజన ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాదె వెంకట్ పేర్కొన్నారు. గురువారం జరిగిన సమావేశంలో 8,9,10వ తేదీల్లో నిరసనలు, ధర్నాలు చేపట్టాలని కోరారు. నిరసన కార్యక్రమాల్లో భాగంగా 8న కలెక్టరేట్ వద్ద ధర్నా, 9న ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నా, 10వ తేదీన నియోజకవర్గాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. నిరసన కార్యక్రమాల్లో మాదిగ మేధావులు, విద్యార్థులు, విద్యావంతులు పాల్గొనాలని ఆయన కోరారు. సమావేశంలో జేఏసీ మిర్యాలగూడ టౌన్, వేములపల్లి మండల అధ్యక్షుడు మంద శ్రీనివాస్, దైద ప్రేమ్‌కుమార్, విజయ్, సతీష్, రాజు, వెంకటయ్య, కిరణ్, మట్టయ్య, యుగేందర్, ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు అంజయ్య పాల్గొన్నారు.

8 వరకు ఆసరా పెన్షన్‌ల పంపిణీ

మిర్యాలగూడ : గత నెల వృద్ధాప్య, వితంతు, వికలాంగులకు ఇచ్చే ఆసరా పెన్షన్‌లు ఈ నెల 8వ తేదీ వరకు ఇస్తారని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ తిరునగరు నాగలక్ష్మిభార్గవ్ ఒక ప్రకటనలో తెలిపారు. గత నెలలో డబ్బులు లేని కారణంగా ఆలస్యం పెన్షన్లు ఇవ్వడం ప్రారంభించారని తెలిపారు. కాగా మిర్యాలగూడ నియోజకవర్గానికి 8 కోట్ల రూపాయలు అందాయని, అందుకని ఈ నెల 8వ తేదీ వరకు పెన్షన్‌లు ఇస్తారని తెలిపారు. పెన్షన్‌దారులు ఎవరూ ఇబ్బందులు పడవద్దని కోరారు.

ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాగలక్ష్మి

మిర్యాలగూడ : స్వచ్ఛ సర్వేక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ తిరునగరు నాగలక్ష్మిభార్గవ్ అన్నారు. గురువారం స్వయం సహాయక సంఘాలు, హోటల్స్ యజమానులు, హస్పిటల్స్ నిర్వహకులు, పాఠశాలల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పట్టణం పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా చెత్తను తీసుకెళ్లే వాహనాలలో మాత్రమే వేయాలని అన్నారు. మిర్యాలగూడ మున్సిపాలిటీలో స్వచ్ఛ సర్వేక్షణకు ఎంపికై౦దని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సత్యబాబు, కౌన్సిలర్ పురుషోత్తంరెడ్డి, ఖాధర్, ఘని పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

నిర్మాణం పూర్తిచేయాలి



మాడుగులపల్లి : మండల పరిధిలోని కల్వేలపాలెం పాలేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి. వాగు వచ్చిన ప్రతి సారి రోడ్డును కోల్పోతున్నాం. దీంతో విద్యార్థులకు పాఠశాలకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా రోడ్డు లేక బస్సు రాకపోకలకు అంతరాయం కలగడంతో గ్రామస్తులు నానావస్థలు పడుతున్నారు.

- చిట్యాల దిలీప్, కల్వేలపాలెం

పనులు చేపట్టాలి



మాడుగులపల్లి : మండల పరిధిలోని గంధ్రవానిగూడెంలో ప్రాథమిక పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న పాఠశాల భవనాన్ని వెంటనే పూర్తి చేయాలి. దాదాపు ఆరేళ్ల క్రితం ప్రభుత్వం రూ.7 లక్షలు వెచ్చించి నిర్మాణ పనులు చేపట్టింది. కానీ పూర్తిస్థాయిలో నిర్మించలేదు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

- రేఖ సోమేశ్వర్, గంధ్రవానిగూడెం

ఇసుక ట్రాక్టర్ సీజ్

మిర్యాలగూడ రూరల్ : అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను రూరల్ పోలీసులు గురువారం సీజ్ చేశారు. రూరల్ ఎస్ఐ కుంట శ్రీకాంత్ తెలిపిన వివరాలు.. తడకమళ్ల శివారులో మూసీ నది నుంచి అక్రమంగా ఇసుకను ట్రాక్టర్లో నింపుకు పట్టణానికి తరలిస్తుండగా బదలాపురం వద్ద పట్టుకుని సీజ్ చేసినట్లు తెలిపారు. ఊట్లపల్లి చెందిన ట్రాక్టర్ యజమాని మన్నె శ్రీనివాసరెడ్డి, తడకమళ్లకు చెందిన డ్రైవర్ ఎర్ర భానుప్రసాద్‌పై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

నిరాశ్రయులకు దుప్పట్ల పంపిణీ

మిర్యాలగూడ అర్బన్ : ఆల్ ఇండియా మానవత్వ సందేశ సమితి ఆధ్వర్యంలో రోడ్డుపై పుట్‌పాత్‌పై నిద్రిస్తున్న నిరాశ్రయులకు బుధవారం రాత్రి టూటౌన్ సీఐ సాయి ఈశ్వర్‌గౌడ్ చేతుల మీదుగా దుప్పట్లను పంపిణీ చేశారు. సీఐ మాట్లాడుతూ నిరుపేదలు, నిరాశ్రయులకు అండగా నిలిచేందుకు యువత ముందుకు రావాలని, ప్రతి ఒక్కరిలో సేవాభావం పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సమితి కన్వీనర్ మౌలానా వలీఉల్లా, ముఫ్తి ఇమ్రాన్, హఫీజ్, ఇమ్తియాజ్, జాని, వసిం, నవాజ్, అక్బరు, మౌలానా జావేద్ పాల్గొన్నారు.

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో



వెండితెర



రాఘవ : 2కంట్రీస్
శ్రీనివాస : హలో
వెంకటేశ్వర : ఎంసీఏ

నీరందక రైతుల అవస్థలు

వేములపల్లి : ఎల్12 లిఫ్ట్ కింద రైతులకు నీరు అందక అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ఎండి.సలీం అన్నారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. లిఫ్ట్ కింద ఆయకట్టు రైతులకు నీరు అందించకుండా మాజీ చైర్మన్ అడ్డుకుంటూ తమ సొంత పొలాలకు కాల్వ తొవ్వుకుంటూ పేద, మధ్య తరగతి రైతులకు నీరు అందకుండా ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. అసలే వారాబంధీ పద్ధతితో రైతులకు నీరుసరిపడా రావడం లేదని లిఫ్ట్ ద్వారా అందేనీటిని సైతం రైతులకు నిలుపుదల చేయడం సరికాదన్నారు. ఇట్టి విషయంపై ఎన్నెస్పీ అధికారులు స్పందించకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జోక్యం చేసుకుని రైతులకు నీరు అందించి మాజీ చైర్మన్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వంటావార్పు

మాడుగులపల్లి : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ అరెస్టును నిరసిస్తూ గురువారం ఎమ్మార్పీఎస్ నాయకులు అద్దంకి – నార్కెట్‌పల్లి రహదారి వెంట వంటా వార్పు కార్యక్రమం నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకుడు పుట్టల సందీప్ మాట్లాడుతూ అరెస్ట్‌లతో ఎస్సీ వర్గీకరణను ఆపలేరని, ప్రభుత్వం తక్షణమే ఎలాంటి షరతులు లేకుండా మంద కృష్ణమాదిగను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి వర్గీకరణకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ పుల్లెంల సైదులు నాయకులు శ్రీకర్, శ్యాం, సతీష్, వేణు సైదులు ఉన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

మిర్యాలగూడ : సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకుని గురువారం స్థానిక కస్తూరిబా పాఠశాలలో టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ నాయకులు బక్కా శ్రీనివాసచారి, రమాదేవి, రాంపాటి అమరయ్య, శ్రీనివాసరావు, వేదశ్రీ, సత్యవతి, వెంకటరమణ, సుగుణమ్మ, మాధవి, వరలక్ష్మి, నారాయణ పాల్గొన్నారు.

సోమయ్య మృతి తీరని లోటు

మిర్యాలగూడ రూరల్ :

ముక్కా సోమయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని నల్లగొండ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మండలం పరిధిలోని తడకమళ్ల మాజీ ఎంపీటీసీ ముక్కా సోమయ్య ఇటీవల అనార్యోగంతో మృతి చెందాడు. నాయకులు ద్వారా విషయం తెలుసుకున్న వెంకట్‌రెడ్డి అతడి ఇంటికి వెళ్లి చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తన సంతాపాన్ని వ్యక్తం చేశాడు. కుటుంబానికి రూ.20 వేలు ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ మారం భిక్షమయ్య, జలేందర్ రెడ్డి, అంతిరెడ్డి, నంద్యాల జాన్‌రెడ్డి, నర్సరాజు వెంకన్న, నలగంతుల శేఖర్ తదితరులు ఉన్నారు.



సోమయ్యకు నివాళులర్పిస్తున్న వెంకట్‌రెడ్డి

మరుగుదొడ్డి లేని ఇంట్లో కరెంట్ కట్



కరెంట్ కట్ చేస్తున్న అధికారులు

వేములపల్లి : కేంద్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛభారత్ పథకంలో భాగంగా ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించుకోవాల్సి ఉంది. దీనిలో భాగంగా మండలంలోని అన్నపురెడ్డిగూడెంలో మరుగుదొడ్లు నిర్మించుకోని 28 ఇళ్లకు అధికారులు గురువారం విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. ఈసందర్భంగా ఎంపీడీఓ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ గ్రామాల్లో మరుగుదొడ్లు నిర్మించుకోని వారి ఇళ్లకు విద్యుత్ సరఫరాతోపాటు పెన్షన్, రేషన్ కూడా నిలిపివేస్తామని చెప్పారు. అదేవిధంగా మీటరు లేకుండా విద్యుత్‌ను వాడుతున్నట్లయితే సరఫరాను నిలిపివేస్తున్నట్లు లైన్‌మెన్ అవిరెండ్ల వెంకటేశ్వర్లు తెలిపారు. కార్యక్రమంలో ఈట రమణ, ఏపీఓ నంద్యాల శ్రీనివాస్‌రెడ్డి, ఏపీఎం రాము, టెక్నికల్ అసిస్టెంట్ రేణుక, వెలుగు సీసీ సురేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ కవిత, భిక్షపతి పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయులకు సన్మానం



సన్మానిస్తున్న యూటీఎఫ్ నాయకులు

దామరచర్ల : ఉపాధ్యాయులు సమాజంలో ఆదర్శవంతమైన పాత్ర పోషించాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి మోర్తాల శ్రీనివాస్‌రెడ్డి కోరారు.గురువారం దామరచర్ల కేజీబీవీలో సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు పాల్వాయి శ్రీనివాస్, తేజావత్ బోజ్యానాయక్, గర్దాస్ సత్యనారాయణ, ఎన్.ఊర్మిళ, సుజాత, వసంతకుమారి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మిర్యాలగూడ రూరల్: తడకమళ్లకి చెందిన ముక్కా సోమ్మయ్య ఇటీవల అనారోగ్యంలో మృతి చెందాడు.కాగా కు టుంబానికి తడకమళ్ల పీఏసీఎస్ చైర్మన్ మన్నెమనోహర్‌రెడ్డి గురవారం రూ.5 వేలు ఆర్థికసాయం అందజేశారు. మనోహర్‌రెడ్డి కుటుంబ సభ్యులను అదుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మట్టపల్లి సైదులు యాదవ్, మాజీ ఎంపీపీ జిందాల్ పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణం ఆపాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని గాంధీనగర్‌కు వెళ్లే దారిలో అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణ పనులను నిలిపి వేయాలని కోరుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో గురువారం ఇన్‌చార్జి ఆర్డీఓ గోపాల్‌రావుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా నాయకులు మాట్లాడుతూ కాలనికి వెళ్లే రోడ్డును ఆక్రమించి అక్రమంగా నిర్మాణం చేపడుతున్నా స్థానిక అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని ఆరోపించారు. వెంటనే స్పందించి పనులను నిలిపి వేయాలని కోరారు. కార్యక్రమంలో గాంధీనగర్ వాసులు కొమ్ము శ్రీనివాస్, రామకృష్ణ, దైద శ్రీకాంత్, ఉబ్బపల్లి శంకర్, శ్రీను, చిన్న, రమేష్ ఉన్నారు.

News Box

సకాలంలో రుణాలందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న మేనేజర్

మిర్యాలగూడ రూరల్ : రబీ సీజన్ రుణాలను రైతులకు సకాలంలో అందేలా చూడాలని లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ సూర్యం కోరారు. గురువారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో డివిజన్ పంచాయతీరాజ్ అధికారి శ్రీనివాసరావు అధ్యక్షతన జాయింట్ మండల్ లెవల్ బ్యాంకర్ల కమిటీ సమావేశనికి హాజరై మాట్లాడారు. రైతులకు క్రాఫ్ రుణాలు లక్ష్యం పూర్తి చేయాలని, లేకుండా ఇబ్బందులు తప్పవని హెచ్చరించాడు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు మంజూరు చేసిన సబ్సిడీ రుణాలు ఏమేరకు గ్రౌండింగ్ చేశారని బ్యాంకు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏ కారణం చేతనైనా గ్రౌండింగ్ ఆగిపోతే సమస్యలను పరిష్కరించి రుణాలు అందజేయాలని కోరారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ రేబెల్లి రామయ్య, ఏఓ జయప్రద, బ్యాంకు మేనేజర్లు శ్రవణ్‌కుమార్, విజయ భాస్కర్, కాశయ్య, రామలింగయ్య, నారాయణ పాల్గొన్నారు.

అక్రమాలపై విచారణ జరపాలి

మిర్యాలగూడ రూరల్ : దామరచర్ల మండలంలో ఎస్టీలకు ప్రభుత్వం మంజూరు చేసిన సబ్సిడీ రుణ లబ్ధిదారుల ఎంపికల్లో జరిగిన అక్రమాలపై విచారణ జరపాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవినాయక్ గురువారం మండలం పరిషత్ కార్యాలయంలో లీడ్ బ్యాంక్ మేనేజరు సూర్యానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ సభల్లో ఎంపిక చేసిన వారికి కాకుండా, రుణాలను నాయకులు సూచించిన అనర్హులకు ఎంపిక చేశాడని ఆరోపించారు. అక్రమాలపై విచారణ జరిపి పేతలకు న్యాయం జరిగే విధంగా చూడాలని కోరాడు. వినతి పత్రం అందజేసినవారిలో నాగేశ్వర్‌రావు, బాలు, నవీన్, సురేష్, సిపాయి, అశోక్, నాగరాజు ఉన్నారు.

ప్రతి ఒక్కరూ టాయ్‌లెట్ నిర్మించుకోవాలి



అడవిదేవులపల్లి : గ్రామంలో ప్రతి ఒక్కరూ టాయ్‌లెట్ నిర్మించుకోవాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎండీ యాసుఫ్ కోరారు. గురువారం అడవిదేవులపల్లి మండలం మొల్కచర్లలో మరుగుదొడ్లకు మార్కింగ్ వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా 282 టాయ్‌లెట్లు మంజూరు అయ్యాయన్నారు. ఇప్పటి వరకూ 120 టాయ్‌లెట్లకు మార్కింగ్ వేశామన్నారు. కార్యక్రమంలో నాగమణి, హరికృష్ణ పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో పూజలు

మిర్యాలగూడ అర్బన్ : అయ్యప్ప ఆలయంలో మాలధారులు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముదిరెడ్డి నర్సిరెడ్డి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించిన అనంతరం స్వాములకు అన్నదానం చేశారు. అనంతరం అయ్యప్ప ఆలయ పూజారి కుటుంబానికి రూ.51 వేల ఆర్థిక సాయం అందించిన బత్తుల నర్సిరెడ్డికి ఆలయంలో సన్మానం చేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, చౌగాని భిక్షంగౌడ్ పాల్గొన్నారు.

భూరికార్డుల పరిశీలన

వేములపల్లి : భూరికార్డుల ప్రక్షాళన కార్యక్రమం మండలంలో పూర్తిచేసుకున్నందున గురువారం ఇన్‌చార్జి ఆర్డీఓ గోపాల్‌రావు తహసీల్దార్ కార్యాలయంలోని భూరికార్డులను పరిశీలించారు. భూరికార్డులను పరిశీ లించి సంతృప్తి వ్యక్తం చేశారు. జనవరి చివరి నుంచి రైతులకు ఈ–పాస్ పుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ దేశ్యానాయక్, అధికారులు నిర్మలాదేవి, జరీనా, హాజి, శేఖర్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ప్రత్యేక పూజలు



దామరచర్ల : ఎమ్మెల్సీ పూల రవీందర్ జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన దామరచర్ల మండలం వాడపల్లి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం వాడపల్లి సంగమంలో తన సోదరి అస్తికలు కలిపేందుకు కుటుంబ సభ్యులతో వచ్చిన ఎమ్మెల్సీ పుణ్యక్షేత్రంలోని శ్రీమీనాక్షి అగస్త్యేశ్వర, శ్రీలక్ష్మీనరసింహా స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి నాగేంద్ర ప్రసాద్ శర్మ, కాశీయాదవ్, కోటయ్య, శ్రీను ఉన్నారు.





మునుగోడు : మండలంలోని కొంపల్లి గ్రామంలో ప్రధాన రహదారిపై మురుగు నీరు పారుతోంది. గ్రామంలో మురుగు కాల్వలు నిర్మించి సమస్యను పరిష్కరించాలి.

ఫొటో పంపినవారు : మొగుదల నర్సింహ

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 97053 46241



అంతంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల



నేలపై కూర్చుని చదువుకుంటున్న విద్యార్థులు

సమస్యలతో సహవాసం

- అసంపూర్తిగా పాఠశాల భవన నిర్మాణం
- ఇటుక గోడల నడుమ విద్యాభ్యాసం
- ఇబ్బందుల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు
- పనులు పూర్తి చేయాలని వినతి

మర్రిగూడ:

ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రతి ఏడాది లక్షల రూపాయలు కేటాయిస్తున్నా మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించలేక పోతున్నారు. మండలంలోని అంతంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమస్యలతో సతమతమవుతోంది. ఈ పాఠశాల భవన నిర్మాణానికి ఆరు సంవత్సరాల క్రితం రాజీవ్ విద్యామిషన్ కింద రూ. 25 లక్షల రూపాయలను విడుదల చేశారు. ఈ నిధుల నుంచి ఐదు గదులను నిర్మించారు. కానీ గదుల నిర్మాణం పూర్తికాలేదు. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఇటుక గోడల నడుమ విద్యాబోధన..

ఈ పాఠశాలలో 6 నుంచి 10 వ తరగతి వరకు 147 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. పాఠశాల భవనానికి పాస్టింగ్ చేయలేదు. విద్యార్థులు ఇటుక గోడల నడుమ విద్యాభ్యాసం చేస్తున్నారు. నేలపై బండల కూడా వేయలేదు. విద్యార్థులు దుమ్ము, దూళిలోనే కూర్చుంటున్నారు. పాఠశాలలో మంచినీటి వసతి కూడా లేక ఫ్లోరిన్ విషపు నీటినే తాగాల్సిన దుస్థితి ఏర్పడింది.

నెరవేరని ఎమ్మెల్యే హామీ..

గత ఏడాది ఈ పాఠశాల భవనం పాస్టింగ్ కోసం మునుగోడు ఎమ్మెలే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తన కోటా నుంచి రూ.ఐదు లక్షల నిధులు కేటాయిస్తున్నట్లు హామీ ఇచ్చారు. కానీ ఆయన హామీ ఇచ్చి ఏడాది దాటినా నిధులు విడుదల చేయలేదు. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి ఇచ్చిన హామీ మేరకు నిధులు విడుదల చేసి విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని పలువురు కోరుతున్నారు.

గదులు నిర్మించాలి



మా పాఠశాలలో గదుల నిర్మాణం పూర్తి కాలేదు. నేలపై కూర్చుని చదువుకుంటున్నాం. దుమ్ముతో తీవ్ర ఇబ్బందిగా ఉంది. అధికారులు స్పందించి గదుల నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి.

\- నరేష్, విద్యార్థి

అధికారుల దృష్టికి తీసుకెళ్లాం



భవన నిర్మాణం పూర్తి కాలేదు. పూర్తిస్థాయి నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఉన్నతాధికారులకు నివేదికలు పంపాం. అధికారులు స్పందించి పనులు త్వరగా పూర్తి చేసి ఇబ్బందులను తీర్చాలి.

\- సురేష్‌బాబు, హెచ్‌ఎం

న్యూస్ బాక్స్

విద్యా సదస్సును జయప్రదం చేయాలి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి

చండూరు : విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 7వ తేదీన నల్లగొండలోని ఏచూరి గార్డెన్స్‌లో నిర్వహించే విద్యా సదస్సును జయప్రదం చేయాలని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు యానాల ప్రభాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కోడి శ్రీనివాసులు కోరారు. గురువారం స్థానిక గాంధీజి పాఠశాలలో సదస్సు పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు, సిబ్బందికి ట్రస్మా అండగా ఉంటుందన్నారు. అకాల మరణం పొందిన ఉపాధ్యాయులను ఆర్థికంగా ఆదుకునేందుకు ట్రస్మా నిర్ణయం తీసుకుందన్నారు. బస్సులు నడిపించే డ్రైవర్లకు, ఆయాలకు, అటెండర్లకు ప్రతి సంవత్సరం ఒక జత దుస్తులు అందిస్తామన్నారు. ఉపాధ్యాయులకు, సిబ్బందికి డబుల్ బెడ్ రూం ఇళ్లు కేటాయించాలని అన్నారు. కార్యక్రమంలో శిరంశెట్టి శ్రీధర్ బాబు, అశోక్, భాస్కర్, నర్సింహ, వెంకన్న, గొట్టిపర్తి చంద్రశేఖర్, రమేష్ పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

చండూరు : నల్లగొండ పట్టణంలో ఈ నెల 19,20,21 తేదీల్లో జరిగే ఏబీవీపీ 36వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని భాగ్ కన్వీనర్ పేర్ల గణేష్ పిలుపునిచ్చారు. గురువారం ఆ సంఘం సమావేశం మండల కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాల నుంచి మూడు వేల మంది కార్యకర్తలు హాజరవుతున్నారని ఆయన తెలిపారు. టీఆర్ఎస్ ప్రభుత్వంలో విద్యార్థుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయన్నారు. వచ్చే 2019 ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు విద్యార్థులే తగిన గుణపాఠం చెపుతారన్నారు. కార్యక్రమంలో అనిల్, బొమ్మకంటి శ్రీహరి, స్వామి, రాజు, ఉపేందర్, భూతరాజు రాహుల్, సాయి, భరత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్‌తోనే రాష్ట్రాభివృద్ధి

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



ఇప్పర్తిలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

మునుగోడు : సీమాంధ్ర పాలకుల పక్షపాత వైఖరితో వెనుకబాటుకు గురైన తెలంగాణ రాష్ట్రం టీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధించిందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఈ నెల 11న మండలంలోని కిష్టాపురం గ్రామ ఎంపీటీసీ స్థానానికి జరగనున్న ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీకి ఓటువేయాలని కోరుతూ గురువారం ఎమ్మెల్యే పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగేళ్ల క్రితం వరకు గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు లేవన్నారు. ఇప్పటికే ప్రతి ఇంటికి నల్లా నీటితో పాటు వీధుల్లో సీసీ రోడ్లు, మురికి కాల్వల నిర్మాణం చేపట్టామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా దాదపు రూ 2 కోట్లకు పైగా ఖర్చుచేసి సగానికి పైగా వీధుల్లో సీసీ రోడ్లు వేయించామన్నారు. మరో రెండు, మూడు నెలల్లో ఇప్పర్తి గ్రామంలోని అన్ని వీధులకు సీసీ రోడ్లతో పాటు ఇంటింటికీ కృష్ణా జలాలు అందిస్తామన్నారు. అభివృద్ధిని చూసి తమ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకుడు భవనం శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బండా పురుషోత్తంరెడ్డి, టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కదిర లింగయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు కొత్త శంకర్, నాయకులు చీమల రాజు, కర్నాటి స్వామి, పూల వెంకన్న, ఆడెపు సైదులు, రేపాక శంకర్, బొజ్జ శ్రీను, రేవెల్లి నర్సింహ, బూడిద వెంకన్న, మహేశ్వరం సాలయ్య, బాతరాజు నర్సింహ, వరజాల యాదగిరి, దోటి తిరుపతయ్య, బూడిద నర్సింహ, పాసు శంకర్, పాశం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

రోడ్డు పనులు ప్రారంభించాలి



మునుగోడు : చండూరు– మునుగోడు రోడ్డు విస్తరణ పనులు మొదలుపెట్టాలి. నిధులు మంజూరై ఎంతో ఆర్భాటంగా మంత్రి చేతుల మీదుగా పనులు ప్రారంభించి నేటికీ ప్రారంభింలేదు. దీంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పనులు మొదలుపెట్టేలా చర్యలు తీసుకోవాలి.

\- మాదగోని నరేందర్ గౌడ్, మునుగోడు

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో

12
మన మునుగోడు
సాక్షి నల్లగొండ
శుక్రవారం | జనవరి | 5 | 2018



ప్రజలు సహకరించాలి



మాట్లాడుతున్న ఆర్డీఓ లింగ్యానాయక్

మర్రిగూడ : మండలంలోని అంతంపేట గ్రామంలో మిషన్‌భగీరథ పైపులైన్ నిర్మాణ పనులకు గ్రామస్తులు సహకరించాలని దేవరకొండ ఆర్డీఓ లింగ్యానాయక్ కోరారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అంతంపేట గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ నీరందించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం పైప్‌లైన్ పనులు చేపట్టిందన్నారు. శివన్నగూడ నుంచి అంతంపేట మీదుగా సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రానికి పైపులైన్ తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ప్రజలు పనులు అడ్డుకోకుండా సహకరించాలన్నారు. పైపులైన్ వేసిన ప్రదేశంలో గుంతలు లేకుండా సిమెంట్‌తో రోడ్డు వేయిస్తామన్నారు. సమావేశంలో తహసీల్దార్ దాసరి బీఆర్ అంబేద్కర్, నాంపల్లి సీఐ ఏ.బాలగంగి రెడ్డి, ఆ గ్రామ సర్పంచ్ రాచమళ్ల నరేందర్‌రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రతి రికార్డు నవీకరించాలి

మునుగోడు:

ప్రతి రైతు భూరికార్డుని పూర్తిస్థాయిలో పరిశీలించి దానిని నవీకరించాలని నల్లగొండ ఆర్డీఓ వెంకటాచారి సిబ్బందికి సూచించారు. గత మూడు నెలలుగా గ్రామాల్లో గ్రామసభలు ఏర్పాటుచేసి రెవెన్యూ సిబ్బంది చేసిన రికార్డుల నవీకరణను ఆయన గురువారం తహసీల్దార్ కార్యాలయంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ వ్యాప్తంగా మొత్తం 214 గ్రామాల్లో లక్ష 97,627 మంది రైతులకు 5 లక్షల 70,889 ఎకరాల భూమిని పట్టాలు కలిగి ఉన్నారని, వాటన్నింటినీ గత డిసెంబర్ 31 నాటికి పూర్తిగా నవీకరించామన్నారు. పార్ట్ ఏ లో 5 లక్షల 35,681 ఎకరాల భూములకు సంబంధించిన రికార్డులు పూర్తిగా పరిశీలించామని, పార్ట్ బీలో 35 వేల 28 ఎకరాల భూమిని పరిశీలించి వాటిని నవీకరిస్తామన్నారు. అందులో 3,425 ఎకరాల భూములను పీఓటీలో పట్టా మార్పులు చేయాల్సి ఉందన్నారు. వీటన్నింటినీ జిల్లాలో ఐదు టీంలుగా ఏర్పడి గ్రామాల్లో అధికారులు చేసిన నవీకరణను క్షుణ్ణంగా పరిశీలించి ఈ నెల 20 వ తేదీ వరకు సీసీఎల్ఏకు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎచ్. ప్రమీల, నాయబ్ తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, డీటీసీఎస్ ఆంజనేయులు, ఆర్ఐ ప్రతాప్, దాడి రాజిరెడ్డి, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న ఆర్డీఓ వెంకటాచారి

Zone Guide

10నుంచి కబడ్డీ పోటీలు



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న స్థానికులు

మర్రిగూడ : నాంపల్లి మండల కేంద్రంలో ఈ నెల 10వ తేదీ నుంచి 12వ తేదీ వరకు కర్నాటి శివకుమార్ (కన్నా) జ్ఞాపకార్థం జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీలకు సంబంధించిన కరపత్రాలను గురువారం ఆవిష్కరించారు. క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనయ్యచారి, నాయకులు పూల వెంకటయ్య, కర్నె యాదయ్య, మేకల యాదయ్య, గడ్డం శ్రీను ఉన్నారు.

8న సర్వసభ్య సమావేశం

మర్రిగూడ : ఈ నెల 8వ తేదీన ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మండల సర్వసభ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కె.శేషుకుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీపీ అనంత రాజుగౌడ్ అధ్యక్షత వహిస్తారని తెలిపారు. వివిధ శాఖల అధికారులు, సభ్యులు సకాలంలో సమావేశానికి హాజరు కావాలని కోరారు.

7న బాల్‌బ్యాడ్మింటన్ జిల్లాస్థాయి టోర్నమెంట్స్

చండూరు(మునుగోడు) : ఈ నెల 7 తేదీన బాల్ బ్యాడ్మింటన్ జిల్లాస్థాయి టోర్నమెంట్‌ను మండల పరిధిలోని గట్టుప్పల గ్రామంలో నిర్వహిస్తున్నట్లు గ్రామ టోర్నమెంట్స్ అసోసియేషన్ సభ్యులు కర్నాటి మల్లేశం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల టీంలు పూర్తి వివరాల కోసం 9912678133 నంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి

చండూరు : సావిత్రీబాయి పూలే జయంతిని గురువారం స్థానిక కస్తూరిబాగాంధీ బాలికల గురుకుల పాఠశాలలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి ఎంఈఓ రవీందర్, హెచ్ఎం రవిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం అసోసియేట్ అధ్యక్షురాలు అలివేలు, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి దోటి భిక్షపతి, ఐతగోని వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి, రేవతి పాల్గొన్నారు.

సావిత్రీబాయి జయంతిని టీచర్స్‌డేగా ప్రకటించాలి

మునుగోడు: మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే జయంతిని టీచర్స్‌డేగా ప్రభుత్వం ప్రకటించాలని టీమాస్ మండల కన్వీనర్ జిడిమెట్ల రవీందర్ అన్నారు. గురువారం స్థానిక కస్తూరిబా పాఠశాలలో సావిత్రీబాయి పూలే జయంతిని టీమాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాలిగ యాదయ్య, బండా శ్రీశైలం, గుంటోజు వెంకటాచారి, ఉదయకృష్ణ, నాగయ్య, వేముల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



చండూరు : నివాళులర్పిస్తున్న ఎంఈఓ రవీందర్



మునుగోడులో..

మాటలతోనే కాలం వెళ్లదీస్తున్న ప్రభుత్వాలు



మునుగోడు: మాటలతోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలం వెళ్లదీస్తున్నాయని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. మండలంలోని కొరటికల్ గ్రామంలో గురువారం జరిగిన సీపీఐ పార్టీ గ్రామశాఖ మహాసభలో పాల్గొని మాట్లాడుతూ దేశంలోని దోపిడీ దారులకు కొమ్ముకాస్తూ పేద ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామని చెప్పి నేటికీ కనీసం 10 వేల మందికి కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేసి వచ్చే ఎన్నికల్లో ఈ పార్టీలకు పుట్టగతులు లేకుండా చూడాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి సురిగి చలపతి, నాయకులు మిర్యాల బీరప్ప, దయాకర్, పాండు, జనార్దన్, సురేందర్, కనకయ్య, అన్నం వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి లక్ష్య సాధనకు కృషిచేయాలి

మునుగోడు: ప్రతి విద్యార్థి తాము ఎంచుకున్న లక్ష్యాని సాధించేందుకు కృషి చేయాలని సిద్దార్థ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ కొండె శ్రీశైలం అన్నారు. ఆ కళాశాల ఆధ్వర్యంలో ముద్రించిన 2018 క్యాలెండర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గుత్తి లింగస్వామి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



చండూరు : క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

చండూరు : పీఆర్‌టీయూ డైరీ, క్యాలెండర్‌ను గురువారం ఎంఈఓ రవీందర్, సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మాదగాని వెంకటేశ్వర్లు, ఎడ్ల భిక్షంలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షుడు గోనె మోహన్‌రావు, జిల్లా కార్యదర్శి యాదగిరిరెడ్డి, గౌరవ అధ్యక్షుడు గుత్త శేఖర్, హెచ్ఎం రవి, బుచ్చిరెడ్డి, రామ్మూర్తి, వెంకట్ రమణ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవ చూపాలి



చండూరు : గట్టుప్పల మండల సాధనకు ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి చొరవ చూపాలని మండల సాధన కమిటీ కన్వీనర్ ఇడెం కైలాసం అన్నారు. గురువారం గ్రామంలో నిరసన తెలిపి మాట్లాడారు. గ్రామస్తుల చేస్తున్న దీక్షకు సంఘీభావం తెలిపేందుకు మంత్రి జగదీశ్‌రెడ్డిని తీసుకొస్తున్నందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీమగాని మల్లేశం, రాపోలు సత్తయ్య, లడే సత్తయ్య, రబ్బాని, శంకరయ్య, యాదయ్య, సత్తయ్య, రాములు, వెంకటేశం, అయోధ్య, గణేష్, మారయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



హన్మంతరెడ్డి
అంశం: నీటి సరఫరా
ఏఈఈ ఆర్‌డబ్ల్యూఎస్



మునుగోడు :

ప్రశ్న : మండల వ్యాప్తంగా ఎన్ని స్కీం బోర్లు, ఎన్ని మంచినీటి ట్యాంక్‌లు, చేతిపంపులు ఉన్నాయి.

జవాబు : మండల వ్యాప్తంగా మొత్తం 207 స్కీం బోర్లు, గ్రామానికి మూడు నుంచి ఐదు చొప్పున 120 ట్యాంక్‌లు, 98 చేతిపంపులు ఉన్నాయి.

ప్రశ్న : అన్ని గ్రామాల్లోని ప్రజలకు సరిపడా నీరు సరఫరా అవుతుందా.

జవాబు : అన్ని గ్రామాల్లోని ప్రజలకు నీరు సరిపడా అందిస్తున్నాం. కచ్చలాపురం, పులిపలుపుల, సింగారంలో 2, ఊకొండిలో అద్దె బోర్లు తీసుకుని నీరు అందిస్తున్నాం.

ప్రశ్న : మిషన్ భగీరథ పనులు ఎప్పటివరకు పూర్తవుతాయి.

జవాబు : మిషన్ భగీరథ పనులు చురుకుగా సాగుతున్నాయి. మండల వ్యాప్తంగా ట్యాంకుల నిర్మాణం జరుగుతున్నాయి. మూడు నెలల్లో పూర్తి చేయిస్తాం.

ప్రశ్న : కృష్ణా జలాలు ఎన్ని రోజులకు ఒకసారి సరఫరా చేస్తున్నారు.

జవాబు : రెండు,మూడు రోజులకు ఒకసారి సరఫరా చేస్తున్నాం.



చిట్యాల: పట్టణంలోని భువనగిరి రోడ్డులో ఇండికామ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏటీఎం మిషన్ నుంచి డబ్బులు డ్రా చేసినప్పుడు వెంటనే రాకుండా మిషన్ మధ్యలోనే ఆగిపోతున్నాయి. దీంతో ఆ డబ్బులను లాగి తీస్తుండటంతో చిరిగిపోతున్నాయి. వెంటనే ఏటీఎం మిషన్‌కు తగిన మరమ్మతులు చేపట్టాలి.

ఫొటో పంపినవారు: జి.వెంకన్న, చిట్యాల

వాట్సప్ చేయండి..


మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9705348043

పారిశుద్ధ్యం అస్తవ్యస్తం

- మేజర్ పంచాయతీలో పేరుకుపోయిన సమస్యలు
- సీసీ రోడ్లు, డ్రయినేజీలు లేక గ్రామస్తుల ఇబ్బందులు
- ఆదాయం ఉన్నా పట్టించుకోని పాలకవర్గం

నార్కట్‌పల్లి: మండలంలోని అమ్మనబోలు మేజర్ గ్రామపంచాయతీలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. వీధులలో మురికి కాలువలు తీయకపోవడం, పలు వీధుల్లో డ్రెయినేజీలు లేకపోవడంతో వీధుల్లో మురికి నీరు చేరి దోమలకు నిలయాలుగా మారుతున్నాయి. గ్రామ పంచాయతీ పరిధిలో 12 వార్డులు ఉండగా అందులో పాత బస్టాండ్ ఇరువైపులా, హైస్కూల్ వెనుకభాగంలో, ఎస్సీ కాలనీ, ప్రైమరీ స్కూల్ ప్రాంతాల్లో సీసీరోడ్లు, మురికి కాల్వలు లేకపోవడంతో మురుగు నీరు రోడ్లపై పారుతుంది. డ్రెయినేజీలు ఉన్న ప్రాంతంలో వాటిని శుభ్రం చేయక పోవడంతో దోమలు చేరి ప్రజలు రోగాలబారిన పడుతున్నారు. గ్రామంలో కొన్ని వీధుల్లో డ్రెయినేజీలు నిర్మించినప్పటికీ ఉపయోగంలోకి లేకుండా వృథాగా ఉన్నాయి. ప్రభుత్వ ఆదాయం అవసరం ఉన్న ప్రదేశాలలో ఉపయోగించకుండా రాజకీయ నాయకులకు అనుకూలంగా ఉపయోగించడంలో నిధులు దుర్వినియోగం అవుతున్నాయి. సంబంధిత అధికారులు పరిశీలించి మురికి కాల్వలు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. పంచాయతీ నిధులు ఉన్నప్పటికీ సమస్యలు ఉన్న ప్రాంతాలను గుర్తించి సమస్యలను పరిష్కరించడంలో పాలకవర్గం విఫలమైంది. గ్రామంలో మురికి కాల్వలు, సీసీరోడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.



డ్రెయినేజీ లేక రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగు నీరు

సంబంధిత అధికారులు స్పందించి డ్రయినేజీలు నిర్మించాలి.

ఆదాయం ఉన్నా అభివృద్ధి సున్నా..

గ్రామపంచాయతీకి పశువుల సంత ద్వారా ఏడాదికి దాదాపు రూ.7లక్షల ఆదాయం, రైస్ మిల్లులతో పాటు, దామెర, జలకుంటచెరువు, మూసీకాలువ ద్వారా ఇసుక రవాణా, ఏడాదికి ఇలా ప్రభుత్వ ఆదాయం వస్తున్నప్పటికీ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో పాలకవర్గం పూర్తిగా విఫలమైంది.

అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదు



గ్రామంలోని పలువార్డులలో డ్రెయినేజీలు లేక ఇబ్బందులు పడుతున్నాం. గ్రామానికి వివిధ పథకాల అభివృద్ధి విషయంలో వచ్చిన ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.

– బసని నర్సింహ

పారిశుద్ధ్యం మెరుగుపరిచేందుకు కృషి



గ్రామంలో పారిశుద్ధ్యం సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేకంగా దృష్టి పేటేందుకు పాలకవర్గంతో చర్చించి సమస్యలను పరిష్కరిస్తామని, త్వరలో సమస్యలు ఉన్న ప్రదేశాలను గుర్తించి ప్రత్యేక ప్రణాళిక ద్వారా పారిశుద్ధ్యం మెరుగుపరిచేందుకు కృషి చేస్తాం.

– గుర్రం సురేశ్, ఎంపీడీఓ

న్యూస్ బాక్స్

సావిత్రీబాయి పూలే జయంతి



ప్రిన్సిపాల్‌ను సన్మానిస్తున్న ఎంపీపీ

నార్కట్‌పల్లి: మండల కేంద్రంలో కొనసాగుతున్న బాలికల గురుకుల పాఠశాలలో గురువారం టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. బాలికల విద్య, సమాజ పురోగతిలో ప్రముఖ పాత్ర పూలే చూపించిందన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్‌ను సన్మానించారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రమ, గెజిటెడ్ ఉపాధ్యాయులు డోకూరి శ్రీనివాస్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, సృజనాకుమారి, శేఖర్‌రెడ్డి, సంఘ మండల అధ్యక్షుడు తోట కృష్ణ, బానుప్రకాశ్, అరుణ, వెంకన్న, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

నార్కట్‌పల్లి: మండలంలోని చెర్వుగట్టు పంచాయతీ పరిధిలోని గుమ్మలబావి గ్రామంలో జెడ్పీ నిధులు రూ.5 లక్షలతో సీసీరోడ్డు నిర్మాణానికి ఎంపీపీ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విడుతలుగా గ్రామంలో మౌలిక సౌకర్యలు కల్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లా రమణబాల కృష్ణ, లింగస్వామి, వెంకటయ్య, శివ, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

చిట్యాల: పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను మండల కేంద్రంలో గురువారం ఎంపీపీ బట్టు అరుణ అయిలేష్, జెడ్పీటీసీ శేపూరి రవీందర్‌లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జి.కాంతమ్మ, ఎంఈఓ వి.రవీందర్, ఆ సంఘం మండల అధ్యక్షుడు చిలుముల బాల్‌రెడ్డి, కార్యదర్శి బాదం భిక్షపతి, చొక్కారపు విజయ్‌కుమార్, స్వామి, సుధాకర్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, క్రిష్ణమూర్తి, శరత్ పాల్గొన్నారు.

సామాజిక న్యాయం కల్పించడమే టీ మాస్ లక్ష్యం

కేతేపల్లి: సమాజంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలు ఎదుర్కోంటున్న సమస్యలు పరిష్కరించి వారికి సామాజిక న్యాయం కల్పించటమే టీమాస్ లక్ష్యమని తెలంగాణ సామాజిక, ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ (టీమాస్) నారి అయిలయ్య అన్నారు. గురువారం కేతేపల్లిలో నిర్వహించిన టీ మాస్ ఫోరం ఆవిర్భావ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో నెలకున్న ప్రజా సమస్యలను అధ్యయనం చేసి వాటి పరిష్కారానికి ఉద్యమిస్తామన్నారు. కార్యక్రమంలో టీ మాస్ జిల్లా నాయకులు కందాల ప్రమీల, లకపాక రాజు, బొజ్జ చినవెంకులు, ప్రతినిదులు, హెచ్.ఊర్దుమారయ్య, కోట లింగయ్య, సత్తయ్య, అంజయ్య పాల్గొన్నారు.

రాష్ట్రంలో సామాజిక న్యాయం కొరవడింది

శాలిగౌరారం: తెలంగాణలో సామాజిక న్యాయం కొరవడిందని టీమాస్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు మందుల విప్లవ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన టీమాస్ ఆవిర్భావ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నో పోరాటాలు, ఎంతోమంది ఆత్మబలిదానాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ నేడు ఎవరి పాలైందని ప్రశ్నించారు. రాష్ట్రం ఏర్పడినప్పటికీ ప్రజల కష్టాలు మాత్రం మారలేదన్నారు. సభలో వివిధ కుల, ప్రజా సంఘాల ప్రతినిధులు తీగల వెంకన్న, మరోజు చంద్రమౌళి, మామిడి రమేశ్, గద్దపాటి అరవింద్, వెంకన్న, సాయికుమార్, లింగయ్య పాల్గొన్నారు.



శాలిగౌరారం: మాట్లాడుతున్న మందుల విప్లవ్‌కుమార్

లోకల్ వాయిస్

లింక్‌రోడ్లను అభివృద్ధి చేయాలి



లింక్ రోడ్లతో గ్రామీణ ప్రజలకు ఎంతో ప్రయోజనం ఉంటుంది. రోడ్ల అభివృద్ధి ఎవరూ పట్టించుకోవటం లేదు. దీంతో గ్రామీణ ప్రజలు మండల కేంద్రానికి చేరుకునేందుకు అదనపు దూరం ప్రయాణించాల్సి వస్తుంది. ప్రభుత్వం స్పందించి లింక్‌రోడ్లను అభివృద్ధి చేయాలి.

– మేరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, కొండకిందిగూడెం

లూజ్ లైన్లను సరిచేయాలి



కొత్తపేట గ్రామంలో పలుచోట్ల పంట పొలాల్లో చేతికి అందే ఎత్తులోనే విద్యుత్ తీగలు వేలాడుతున్నాయి. వరిపొలం కోసం దుక్కు కూడా రావటం లేదు. అధికారులు లూజు లైన్లను సరి చేయాలి.

– పల్నాటి వెంకట్‌రెడ్డి, కొత్తపేట

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో

మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

కట్టంగూర్ : మండలంలోని అన్ని గ్రామాలను ఓడీఎఫ్ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు మరుగుదొడ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని ఎంపీపీ కొండ లింగస్వామి అన్నారు. గురువారం మండలంలోని ఎరసానిగూడెంలో మరుగుదొడ్ల నిర్మాణాలకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. ప్రతీ కుటుంబం మరుగుదొడ్డి నిర్మించుకొని ప్రభుత్వం అందజేసే సబ్సిడీ రూ.12వేలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గోనె మోహన్‌రావు, సర్పంచ్ బండారు సుమలతశంకర్, సాక్షరభారత్ మండల కో ఆర్డినేటర్ కోటయ్య, పంచాయతి కార్యదర్శి, ఉపాధి సిబ్బంది ఉన్నారు.



మరుగుదొడ్లను పరిశీలిస్తున్న ఎంపీపీ లింగస్వామి

పాదయాత్రను జయప్రదం చేయాలి

చిట్యాల: దళిత శక్తి ప్రొగ్రాం ఆధ్వర్యంలో డాక్టర్ విశారధన్ చేపట్టిన మహా పాద యాత్ర శుక్రవారం చిట్యాలకు చేరుకోనున్నట్లు ఆ సంఘం మండల అధ్యక్షుడు గ్యార నరేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా చిట్యాలలో నిర్వహించే సభను విజయవంతం చేయాలని కోరారు.

ఓటు ఆయుధం లాంటిది

నార్కట్‌పల్లి: ప్రజాస్వామ్యంలో ఓటు ప్రజలకు ఆయుధం లాంటిదని, ఎన్నికల ప్రక్రియలో ఓటు విలువైనదని రిటైర్డ్ ఐఏఎస్ చొల్లేటి ప్రభాకర్ అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ సీఐ డి.అంజయ్య, కాశయ్య పాల్గొన్నారు.

ఓటు హక్కు నమోదు చేయించుకోవాలి

చిట్యాల: 18 ఏళ్లు నిండినవాళ్లంతా ఓటు హక్కు నమోదు చేయించుకోవాలని తెలంగాణ ప్రజాస్వామ్య ఫోరం కన్వీనర్, రిటైర్ట్ ఐఏఎస్ అధికారి చోల్లోటి ప్రభాకర్ అన్నారు. చిట్యాలలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఓటరుగా నమోదు అయినవారంతా ఎన్నికల ప్రక్రియలో పాల్గొని మంచి ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాలని కోరారు. సమావేశంలో ఆ సంఘం ప్రతినిధులు డి.అంజయ్య, ఎన్.శ్యాంసుందర్, కృష్టయ్య పాల్గొన్నారు.

రెండు ఇన్నోవా వాహనాలు ఢీ..

నకిరేకల్ : హైదరాబాద్‌నుంచి విజయవాడకు వెళ్తున్న రెండు ఇన్నోవా వాహనాలు ఢీకొని 11మందికి గాయాలైన సంఘటన గురువారం నకిరేకల్ శివారులో తెల్లవారు జామున చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నకిరేకల్ శివారులోని నగేష్ హోటల్‌లో టీ స్టాల్‌లో టీ తాగేందుకు డ్రైవర్ ఇన్నోవా వాహనం నిలిపి వేశాడు. హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్తున్న మరొక ఇన్నోవా వాహనం ఆగి ఉన్న ఇన్నోవా వాహనాన్ని వెనుక నుంచి అతివేగంగా ఢీకొట్టింది. దీంతో ముందు ఉన్న ఇన్నోవా వాహనం జాతీయ రహదారి నుంచి కిందకు వెళ్లి గోడను ఢీకొన్నది. అందులో ఉన్న హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్తున్న సికింద్రాబాద్‌కు చెందిన గట్టుపల్లి మహేష్, ఆయన భార్య కిరణ్మయితో పాటు కృష్ణాజిల్లా నందిగామకు చెందిన సుంకరి మధు, హైదరాబాద్‌లోని వనస్థలిపురానికి చెందిన ఉషారాణి, సాయి, సహస్ర, మహేష్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. వెనుక నుంచి ఢీకొన్న మరో ఇన్నోవా వాహనంలో ఉన్న ప్రకాశం జిల్లాకు చెందిన పులిపోగు రాంబాబు, కళమ్మ, నగేష్, శ్యామ్‌సన్‌లకు గాయాలయ్యాయి. రెండు ఇన్నోవా వాహనాల్లో గాయపడ్డ 11మందిని 108 వాహనంలో నకిరేకల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.అనంతరం మెరుగైన వైద్యం కోసం నార్కట్‌పల్లి ఆస్పత్రికి తరలించామని నకిరేకల్ పోలీసులు తెలిపారు.



యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న యోగా కేంద్రం ప్రతినిధులు

నకిరేకల్: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్‌లో ఆనందో బ్రహ్మ యోగా మండలి ఆధ్వర్యంలో కడపర్తి రోడ్డులోని మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేసిన యోగా కేంద్రం సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా యోగా కేంద్రం ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే వీరేశం పుష్ప దంపతులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యోగాతో మానసిక ప్రశాంతత కలుగుతుందని, యోగా సాధన చేస్తూ ప్రకృతి ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యం కాపాడుకోవచ్చన్నారు. కార్యక్రమంలో గురుజీ చల్మరాజు, రామలింగం, యోగా సభ్యులు పైళ్ల శశిధర్‌రెడ్డి, గర్దాసు లింగయ్య, సింగరి రాములు, గంజి సాయిరాం, వీరారెడ్డి, అంజయ్య, సురేష్, ఆంజనేయులు, రాజు, లక్ష్మీనర్సు, గంగాధర్, నగేష్, పద్మ పాల్గొన్నారు.

చెక్కు పంపిణీ

మండలంలోని మర్రూర్ గ్రామానికి చెందిన రెడ్డబోయిన జయమ్మకు కల్యాణ లక్ష్మి పథకం కింద మంజూరైన రూ.75,116వేల చెక్కును గురువారం నకిరేకల్‌లో ఎమ్మెల్యే వీరేశం అందజేశారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు పూజర్ల శంభయ్య, మండల అధ్యక్షుడు పల్‌రెడ్డి నర్సింహ్మారెడ్డి, ఎంపీటీసీ, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు బాలరాజు, సర్పంచ్ నకిరేకంటి నరేందర్, శ్రీనివాస్, జానయ్య, హరీష్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



నగదు అందజేస్తున్న లింగారెడ్డి

శాలిగౌరారం: పాల ఉత్పత్తిదారుల సంక్షేమానికి మదర్‌డెయిరీ పాటుపడుతుందని మండలంలోని అంబారిపేటకు చెందిన పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్ గుత్తా లింగారెడ్డి అన్నారు. గ్రామంలో ఇటీవల మృతిచెందిన పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం సభ్యుడు చిరబోయిన మల్లయ్య కుటుంబానికి మధర్‌డెయిరీ నుంచి మంజూరైన రూ.5 వేల నగదును గురువారం మృతుని భార్య చంద్రమ్మకు అందజేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ మార్కొండయ్య, డైరెక్టర్లు లింగయ్య, యాదగిరిరెడ్డి, మల్లయ్య, జగత్‌రెడ్డి, ఆంథోనిరెడ్డి పాల్గొన్నారు.

కమిటీలు బాధ్యతగా పని చేయాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ జయమ్మ

కేతేపల్లి: గ్రామాభివృద్ధి కమిటీలు, ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా పని చేసి గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకోవాలని కేతేపల్లి ఎంపీడీఓ జయమ్మ సూచించారు. గురువారం మండలంలో గుడివాడలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులకు నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. సమావేశంలో సీఆర్పీలు ఎ.మల్లయ్య, కె.మహేందర్, సర్పంచ్ ఎస్‌కే.నఫీసాలతీఫ్, ఎంపీటీసీ రాచకొండ యాదగిరి, పంచాయతీ కార్యదర్శి ఎండీ.మజార్‌బాబా, వార్డు సభ్యులు ఎ.మంగమ్మ, కత్తుల శ్రీరాములు, ఆర్.మంగమ్మ, సైదమ్మ పాల్గొన్నారు.

లక్ష్మయ్య మృతి పార్టీకి తీరనిలోటు



లక్ష్మయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దామోదర్‌రెడ్డి

శాలిగౌరారం: మండలంలోని గురుజాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, న్యాయవాది కోక లక్ష్మయ్య మరణం పార్టీకి తీరనిలోటని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. గురువారం గ్రామంలో లక్ష్మయ్య సంతాప కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. మండలంలో పార్టీ అభివృద్ధికి లక్ష్మయ్య చేసిన సేవలు మరువలేనివన్నారు. హాజరైన వారిలో స్వాతంత్ర్య సమరయోధుడు చామల యాదగిరిరెడ్డి, పార్టీ నాయకులు డాక్టర్ వంగపల్లి రవి, నూక సత్తయ్య, బండపల్లి కొమరయ్య, వెంకటయ్య, మల్లయ్య, వేణుగోపాల్‌రెడ్డి, పులయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు బాలెంల మధు ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ నిరసన

చిట్యాల: సీఎం కేసీఆర్ ఎస్సీ వర్గీకరణకు ఢిల్లీకి అఖిల పక్షాన్ని తీసుకువెళ్లకుండా జాప్యం చేయటాన్ని నిరసిస్తూ చిట్యాలలో గురువారం ఎమ్మార్పీఎస్ నాయకులు దున్నపోతుకు వినతి పత్రాన్ని అందజేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా నాయకులు ఎరసాని గోపాల్, మండల అధ్యక్షుడు యాకారి నరేందర్, నోముల పురుషోత్తం, నవీన్, కుమార్, కోళ్ల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

లారీ అసోసియేషన్ అధ్యక్షుడికి సన్మానం



అధ్యక్షుడిని సన్మానిస్తున్న దైద రవీందర్

నకిరేకల్: పట్టణంలో ది లారీ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కొల్లు వెంకట్‌రెడ్డిని గురువారం పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు దైద రవీందర్ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో లారీ అసోసియేషన్ సభ్యులు మెర్స శంకర్, సోమనబోయిన రాంబాబు, యాదగిరి, చౌగోని శంకర్, గిరి, శ్రీనివాస్‌రెడ్డి, సైదులు, నాయకులు మహబుబ్ అలీ, రియాజ్‌ఖాన్, అఖిల్ ఉన్నారు.

Zone Guide

కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక



వెంకటయ్య, అనంతరెడ్డి

చిట్యాల: మండలంలోని పిట్టంపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కడారి వెంకటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సింగిరెడ్డి అనంతరెడ్డిలను ఆ పార్టీ మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి సమక్షంలో గురువారం గ్రామంలో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా మేడి యాదయ్య, అంతటి ఉపేందర్, ప్రధాన కార్యదర్శులుగా బండారు గోపాల్‌రెడ్డి, అందె శేఖర్, కోశాధికారిగా మేడి రాజులు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో శిశుపాల్‌రెడ్డి, రాములు పాల్గొన్నారు.

టీమాస్ మండల కమిటీ ఎన్నిక



మారయ్య

కేతేపల్లి: తెలంగాణ సామాజిక, ప్రజా సంఘాల ఐక్యవేదిక (టీమాస్) మండల కమిటీని గురువారం కేతేపల్లిలో ఎన్నుకున్నారు. కమిటీ చైర్మన్‌గా చింతపల్లి మారయ్య, కన్వీనర్‌గా వడ్డెబోయిన జానకి నారాయణలతో పాటు మరో 20 మంది కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.

సుంకేనేపల్లి టీడీపీ అధ్యక్షుడిగా మత్స్యగిరి

చిట్యాల: మండలంలోని సుంకేనేపల్లి గ్రామ టీడీపీ అధ్యక్షుడిగా యాకారి మత్స్యగిరి గురువారం జరిగిన ఆ పార్టీ సమావేశంలో ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా కోసనం నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఆవుల లింగస్వామి, సహాయ కార్యదర్శిగా బల్గూరి కృష్ణ, కోశాధికారిగా మస్కు శ్రీను ఎన్నికయ్యారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అర్రూరీ సత్తయ్య, ఉడుగు వెంకటేశం, జినుకల లింగస్వామి, కోయగూర నర్సింహ్మా, చిన్నం శ్రీను,అశోక్ పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగను విడుదల చేయాలి



నకిరేకల్‌లో రాస్తారోకో చేస్తున్న అఖిలపక్ష కమిటీ నాయకులు

నకిరేకల్ : అక్రమంగా అరెస్ట్ చేసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను బేషరతుగా వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ఇంటి పార్టీ రాష్ట్ర నాయకురాలు చెరుకు లక్ష్మి, ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిట్‌బ్యూరో సభ్యుడు మాచర్ల సైదులుమాదిగ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నలగాటి ప్రసన్నరాజ్ డిమాండ్ చేశారు. మందకృష్ణ మాదిగ అక్రమ అరెస్టును నిరసిస్తూ నకిరేకల్ మెయిన్ సెంటర్‌లో ఎమ్మార్పీఎస్, కాంగ్రెస్, తెలంగాణ ఇంటి పార్టీ, సీపీఐఎం, బీజేపీ, టీడీపీ, న్యూడెమోక్రసీ, రైతు కూలీ సంఘం, టీజేఏసీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాస్తారోకో చేసి కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో మాట్లాడే స్వేచ్ఛ లేకుండా పోయిందన్నారు. మాదిగలు మేల్కొని కేసీఆర్ పాలనను అంతమొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మాచర్ల సుదర్శన్, పెరిక ప్రభాకర్, బుడిగె శ్రీను, మాచర్ల జగ్జీవన్‌రామ్, వివిధ పార్టీలు, సంఘాల నాయకులు ఎండి.మహబుబ్ అలీ, నకిరేకంటి శ్రీను, వంటెపాక వెంకటేశ్వర్లు, ఆకుల భాస్కర్, గునుగుంట్ల సాయన్న, జిల్లా డాకయ్య, రాయి కృష్ణ, యాతాకుల అంజయ్య, గాజుల శ్రీనివాస్, కొమురయ్య, దోమలపల్లి సంపత్, బొల్లెపల్లి అంజయ్య, ఏర్పుల తాజేశ్వర్, కృష్ణ, లగిశెట్టి శ్రీను, కొండేటి శ్రీను, వెంకన్న, జ్యోతిబసు, నాగరాజు ఉన్నారు.





హాలియా : నకిరేకల్-నల్లగొండ జాతీయ రహదారి పనుల్లో భాగంగా పాలెం స్టేజీ వద్ద కల్వర్టు పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతుంది. ప్రధాన రహదారిపై ఉన్న కల్వర్టు అసంపూర్తితో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 97053 46234

నిరుపయోగంగా భవనాలు







నిరుపయోగంగా ఉన్న పాత వెలుగు కార్యాలయం, పంచాయతీరాజ్ కార్యాలయం, ఉపాధి హామీ కార్యాలయం

- రూ.లక్షలు ఖర్చు చేసి నిర్మించిన ప్రభుత్వ కార్యాలయాలు
- అద్దె భవనాలకు మాత్రం రూ.లక్షల్లో చెల్లింపులు
- వినియోగంలోకి తేవాలని వినతి

హాలియా :

మండల కేంద్రంలో ఉన్న పలు ప్రభుత్వ కార్యాలయాలు నిరుపయోగంగా మారాయి. రాజుల సొమ్ము రాళ్ల పాలు అన్న చందంగా రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన కార్యాలయాలు నిరుపయోగంగా వదిలేయడం శోచనీయం. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగాల విలీనం తర్వాత పాత సబ్‌డివిజన్ పంచాయతీ కార్యాలయం నిరుపయోగంగా మారింది. అంతే కాకుండా స్త్రీ శక్తి భవనానికి ఆనుకుని నిర్మించిన ఉపాధిహామీ భవనం, పాత ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం, పాత ఎంపీడీఓ కార్యాలయం, పాత వెలుగు కార్యాలయం, గృహ నిర్మాణ శాఖ కార్యాలయాలు ఉపయోగం లేక వెలవెల బోతున్నాయి. ఇదిలా ఉండగా ఓవైపు ప్రభుత్వ భవనాలు నిరుపయోగంగా ఉండగా మరో వైపు వ్యవసాయశాఖ కార్యాలయం, ఎక్సైజ్ శాఖ, విద్యుత్ రెవెన్యూ, ఉద్యానవన శాఖ, అంగన్‌వాడీ ప్రాజెక్ట్ తదితర కార్యాలయాలు మాత్రం ఏళ్ల తరబడి అద్దె భవనాల్లో కొనసాగిస్తూ ఏటా లక్షలాది రూపాయల అద్దెలు చెల్లిస్తూ ప్రభుత్వ ఖజానాకు భారం పెంచుతున్నారు. ఏ ఒక్క అధికారి కూడా నిరుపయోగంగా ఉన్న భవనాల వైపు చూడకపోవడం గమనార్హం. ప్రభుత్వ కార్యాలయ భవనాలను వదిలేసి అద్దె భవనాలకు రూ.లక్షలు చెల్లించాల్సిన అవసరం ఏముందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ



హాలియా : సామాజిక సేవలో భాగంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గురువారం హాలియాలో భిక్షాటన చేస్తున్న వారికి దుప్పట్లు పంపిణీ చేశారు. వివిధ ప్రాంతాల్లో భిక్షాటన చేస్తున్న 15 మందికి ఉచితంగా దుప్పట్లు చేసినట్లు సంఘం నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కీసరి యుగేంధర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు పాంపాటి పాండరయ్య, వెంకటేశం, వి. పుల్లారెడ్డి, కె.సైదులు, హనిమిరెడ్డి, కొండయ్య, కేశవరెడ్డి, అంజయ్య పాల్గొన్నారు.

సదస్సును జయప్రదం చేయాలి



జాతాను ప్రారంభిస్తున్న నాయకులు

హాలియా : హాలియా మార్కెట్ యార్డులో శుక్రవారం జరిగే ప్రజా సంఘాల ఐక్యవేదిక టీ-మాస్ సదస్సును జయప్రదం చేయాలని జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు జవ్వాజి వెంకటేశం కోరారు. గురువారం హాలియాలో సదస్సు జీపు జాతాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనువాద సిద్ధాంతంలో భాగంగా వృత్తులను కులాలుగా మార్చి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను సామాజిక అణచివేతకు పాల్పడుతూ విద్యకు, పాలనకు దూరం చేశారని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు అవుతా సైదయ్య, సోమశేఖర్, రవి, సత్యనారాయణ, మజార్, అన్వర్, రాములు, చెన్నయ్య, గోపి, హరి, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

టీకాలు వేయించాలి

పెద్దవూర : పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను తప్పనిసరిగా వేయించాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ పిట్టల చంద్రబాబు అన్నారు. గురువారం మండలంలోని గర్నెకుంట గ్రామంలో గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో

మన నాగార్జున సాగర్
సాక్షి నల్లగొండ
శుక్రవారం | జనవరి | 5 | 2018



మంద కృష్ణను విడుదల చేయాలి



త్రిపురారం : నిరసన తెలుపుతున్న నాయకులు



హాలియా : మాట్లాడుతున్న జెడ్పీటీసీ నాగమణి

త్రిపురారం : మంద కృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మడుపు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంద కృష్ణ మాదిగను పోలీసులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్, జగ్జీవన్ రావు విగ్రహాల వద్ద కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ మంద శ్రీను, యువసేనా కన్వీనర్ చిలుముల శ్రీను, ఉబ్బపల్లి సత్యం, దోరెపల్లి రాము, పడిశల నాగరాజు, రవి, లచ్చయ్య, మేకల మధు, నాగయ్య, జొన్నలగడ్డ సైదులు, హరీష్, శ్రీను ఉన్నారు.

హాలియా : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని జెడ్పీటీసీ యడవల్లి నాగమణిసోమశేఖర్ డిమాండ్ చేశారు. గురువారం హాలియాలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ వర్గీకరణకు 23 సంవత్సరాలు ఉద్యమాలు చేస్తున్న మందకృష్ణను ప్రభుత్వం అక్రమ అరెస్టులకు పాల్పడుతుందని ఆరోపించారు. సమావేశంలో జిల్లా నాయకులు ఊర వెంకటయ్య, ఇరిగి రామయ్య, బీసీ నాయకులు జవ్వాజి వెంకటేశం, అవుతా సైదయ్య, గోపి, కొండల్, వెంకటయ్య, గోవర్ధన్ పాల్గొన్నారు.



పెద్దవూర : రాస్తారోకో చేస్తున్న నాయకులు

పెద్దవూర : అక్రమంగా అరెస్టు చేసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆడెపు నాగార్జున మాదిగ అన్నారు. మంద కృష్ణ మాదిగ అరెస్టుకు నిరసనగా గురువారం మండల కేంద్రంలోని నాగార్జునసాగర్–హైదరాబాద్ ప్రధాన రహదారిపై ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తరి పెదనాగయ్య,, తరి ఏసు, పగడాల నరేందర్, దోరెపల్లి మల్లయ్య, రామాంజి, మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

బల్బులకు ఆర్థిక సాయం



త్రిపురారం : మండల పరిధిలోని కంపాసాగర్ మోడల్ స్కూల్ వసతి గృహం ఆరుబయట ఎల్‌ఈడీ బల్బుల ఏర్పాటుకు దాత టీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ ఆర్థిక సాయం అందజేశారు. ఎల్‌ఈడీ బల్బుల కొనుగోలుకు గురువారం దాత మన్నెం రంజిత్ యాదవ్ తన కుమారులు తరుణ్ రంజిత్, స్కంధ రంజిత్ చేతుల మీదుగా రూ. 7వేల రూపాయల విలువైన చెక్కును పాఠశాల ప్రిన్స్‌పాల్ బూరుగు నిర్మలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బూరుగు నిర్మల, టీఆర్ఎస్వీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఏళ్ల మహేందర్‌రెడ్డి, నాయకులు జానపాటి సతీష్, నగేష్, శంకర్, సతీష్ తదితరులు ఉన్నారు.

సమాన హక్కులు కల్పించాలి



హాలియా : ఆడపిల్లలకు సమాన హక్కులు కల్పించాలని తద్వారా సంఘంలో గౌరవం లభిస్తుందని అన్నారం ఉప సర్పంచ్ బి.ఎల్లమ్మ అన్నారు. ఉచిత కుట్టశిక్షణ ముగింపు సందర్భంగా గురువారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో కార్యదర్శి దస్రు, రిసోర్స్ పర్సన్ నజీర్‌పాష, గ్రామ పెద్దలు లింగయ్య, నర్సిరెడ్డి, సత్యనారాయణరెడ్డి అంగన్‌వాడీ టీచర్లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

Zone Guide

జిల్లా ఉపాధ్యక్షుడిగా పరమేష్



తిరుమలగిరి : పీఆర్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడిగా అల్వాల ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు రాపోలు పరమేష్ నియమితులయ్యారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన పీఆర్‌టీయూ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరనకు ముఖ్య అతిథిగా హాజరైన ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సుంకరి భిక్షం గౌడ్ నియామకపత్రాన్ని అందజేశారు.

బీడు భూములకు నీరందించాలి



తిరుమలగిరి : మండలంలోని చింతలపాలెం, తునికినూతల, నెల్లికల్ గ్రామాల్లో సాగునీరందక బీడుగా ఉన్న భూములకు ఎస్ఎల్‌బీసీ డ్రిస్టిబ్యూటర్ డి 8,డి 9 కాలువ ద్వారా సాగునీరందించి రైతులను ఆదుకోవాలని గిరిజన సంఘం జిల్లా నాయకుడు, తునికినూతల సర్పంచ్ జటావత్ లాలు నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూతవేటు దూరంలో కృష్ణమ్మ ఉన్నా ఈ ప్రాంత భూములు ఏళ్ల సంవత్సరాల నుంచి బీళ్లుగానే ఉన్నాయన్నారు. సమావేశంలో గిరిజన నాయకులు దేవులాల్, శివాజీ, మేరావత్ ముని నాయక్, మంగ్యా, బిక్యా, మంగు, ముని నాయక్, సోమ్లా తదితరులు ఉన్నారు.

బాలికా విద్యతోనే సమానత్వం



పెద్దవూర : బాలికా విద్యతోనే సమాజంలో సమానత్వం సిద్ధిస్తుందని యూటీఎఫ్ జిల్లా కోశాధికారి పెరుమాళ్ల వెంకటేశం అన్నారు. గురువారం జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులకు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి మొమెంటోలను అందించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి రాజు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్‌కే. సయ్యద్‌మియా, సతీష్, బాధ్యులు సహదేవి, చంద్రమోహన్, రవీందర్‌రెడ్డి, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

సాగర్‌లో పర్యాటకుల సందడి



నాగార్జునసాగర్ : సాగర్‌లో గురువారం పర్యాటకుల సందడి నెలకొన్నది. గురువారం విద్యార్థులు, ఐటీ కంపెనీల ఉద్యోగులు సాగర్ సందర్శనకు వచ్చారు. లాంచీలో నాగార్జునకొండకు వెళ్లారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



త్రిపురారం : బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు



తిరుమలగిరి : టీచర్లకు సన్మానం

త్రిపురారం : సావిత్రీబాయి పూలే జయంతి వేడుకల సందర్భంగా తెలంగాణ ఇండిపెండెన్స్ త్రిపురారం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులకు గురువారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ బాలాజీనాయక్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి టెన్త్‌లో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఫౌజియాబేగం, తెలంగాణ ఇండిపెండెన్స్ త్రిపురారం యూత్ అసోసియేషన్ సభ్యులు అన్నెపాక శ్రీకాంత్, మధు, రాజేష్, శేఖర్, హరీష్ ఉన్నారు.

తిరుమలగిరి : సావిత్రీబాయి పూలే జీవితం నేటి తరాలకు ఆదర్శం కావాలని యూటీఎఫ్ మండల అధ్యక్షుడు షేక్ జలీల్ అన్నారు. సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా గురువారం స్థానిక కేజీబీవీ ఉపాధ్యాయులను యూటీఎఫ్ ఆధ్వర్యంలో సన్మానించి మాట్లాడారు. అంతకుముందు విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కేజీబీవీ ప్రిన్సిపాల్ వాహెదా సుల్తానా, బీఏ మాధురిరాణి, సరోజినీ దేవి, నాగేష్ నాయక్, రవీందర్‌బాబు, విజయభారతి, నరేందర్, సైదయ్య, విజయలక్ష్మి, జానీమీయా, కృష్ణవేణి, తస్లీమ్ సుల్తానా, పుష్పలత, హిమబిందు, కోమలి, మీనా ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



నిడమనూరు : పీఆర్‌టీయు నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం తహసిల్దార్ నాగార్జునరెడ్డి, ఎంపీడీఓ వెంకటాచారి ఆవిష్కరించారు. పీఆర్‌టీయు ఉపాధ్యాయుల సమస్యలపై చేస్తున్న పోరాటాన్ని అభినందించారు. కార్యక్రమంలో ఎంఈఓ బాలునాయక్, పీఆర్‌టీయు మండల అధ్యక్ష, కార్యదర్శులు పాంపాటి శ్రీనివాసులు, కొప్పోజు శ్రీనివాస్, సైదులు, సుబ్బారావు, ఉన్నం నరేందర్, యాదయ్య, నాగేందర్, వెంకటయ్య, నర్సింహ, రజిత, పద్మావతి, సుకన్య, వెంకటరెడ్డి, నాయకులు కేవీ రామారావు, అంకతి సత్యం, మేరెడ్డి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



తిరుమలగిరి : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందిస్తున్నామని మండల విద్యాధికారి తరి రాము అన్నారు. గురువారం మండలంలోని నెల్లికల్, చెంచోనితండా, బట్టువెంకన్నబావితండా, తిమ్మయపాలెం, జాల్‌తండా, గోడుమడక పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆయన వెంట సీఆర్‌పీలు నాగయ్య, రంగ తదితరులు ఉన్నారు.